RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

తెలంగాణ తల్లి

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :263 ఆదివారం ,జనవరి 18, 2026, పేజీలు -20 వెల :5/-

# పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు



- పాలమూరు అన్యాయం చేసిన కెసిఆర్
- బిఆర్ఎస్ పాలనలో ఉమ్మడి జిల్లాకు తీరని అన్యాయం
- పదేళ్లపాటు ప్రాజెక్టులు కట్టకుండా తీవ్ర నిర్లక్ష్యం
- రూ.1,284 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన
- జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పిన సిఎం రేవంత్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా.. వాటిలో పాలమూరు బిడ్డల శ్రమ దాగి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారి చెమట అందులో ఉంటుందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ. 1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలోనే అత్యంత వెనుకబడిన మండలం ఈ జిల్లాలోని గట్టు మండలం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం పదేళ్లపాటు పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది. కేసీఆర్ పదేళ్లపాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్ట కూడా తీసుకురాలేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారు. ప్రాజెక్టు పేరు మీద రూ.23 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ, -మిగతా2లో





## జనవరి 28 నుండి 31వరకు
# మేడారం జాతర

**కాకతీయ రాజుతో పోరాడి నేలకొరిగిన కోయరాజులు నాటినుంచే మేడారం జాతరకు శ్రీకారం**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రెండేళ్లకోమారు జరిగే మేడారం జాతర ఈ యేడు జనవరి 28 నుండి 31 వ తేదీ వరకు జరుగుతుంది. జాతర మొదటి రోజైన 28న కన్నేపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకు వస్తారు. అదే రోజు కొండాయి నుండి గోవిందరాజులును, పూనుగుండ్ల నుండి పడిగిద్దరాజు లను గద్దెలపై ప్రతిష్టింప చేస్తారు.

# నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సిఎం పర్యటన

- సిపిఐ శతవార్షికోత్సవ సభలో పాల్గొననున్న రేవంత్
- జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- మేడారంలో ఆలయం ప్రారంభించనున్న సిఎం
- అక్కడే కేబినేట్ భేటీకి ఏర్పట్లు పూర్తి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఖమ్మం వరంగల్ జిల్లాల్లో సిఎం రేవంత్ రెడ్డి నేడు పర్యటించనున్నారు. ఖమ్మంలో సిపిఐ వందో వార్షికోత్సవంలో పాల్గొననున్నారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరవుతారు. మద్దులపల్లిలో జెఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపనతో పాటు, నర్సింగ్ కాలేజీని ప్రారంభిస్తారు. -మిగతా2లో

# నల్గొండ ఇక కార్పొరేషన్...

**సీఎం రేవంత్ రెడ్డికి థ్యాంక్స్ చెప్పిన మంత్రి కోమటిరెడ్డి**

-నల్గొండకు మున్సిపల్ కార్పొరేషన్ హోదా
-కార్పొరేషన్ హోదాతో నేరుగా కేంద్ర నిధులు పొందే అవకాశం
-సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తామన్న మంత్రి కోమటిరెడ్డి
-హైదరాబాద్ తరహాలో నల్గొండను తీర్చిదిద్దుతామని వెల్లడి
-రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని పిలుపు

2



# మున్సిపల్ ఎన్నికలకు బిజెపి సన్నద్ధం



- సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటాం
- మున్సిపల్ పోరులోనూ బిజెపి హవాచాటుతాం
- రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందని.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పేర్కొన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చేసిన కృషిని ఆయన అభినందించారు. -మిగతా2లో



# అర్వపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**కారు పల్టీలు కొట్టడంతో ఇద్దరు టీచర్ల మృతి**
**మరో ముగ్గురు టీచర్లకు తీవ్ర గాయాలు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అర్వపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉపాధ్యాయులు ప్రయాణిస్తున్న ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు టీచర్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు ఉపాధ్యాయులు తీవ్రంగా గాయపడ్డారు. -2లో

# ఇక సంగారెడ్డి నుంచి పోటీ చేసేది లేదు

**కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. తాను జీవితంలో సంగారెడ్డి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయనంటూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ’ ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీని.. నేను సంగారెడ్డికి -2లో

# తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది

- బెంగాల్ అభివృద్ధికి మమత ప్రధాన అడ్డంకి
- చొరబాటుఆరులకు తృణమూల్ అండతో నష్టం
- అవినీతి కారణంగా ప్రజలకు చేరని పథకాలు
- బీహార్ తరవాత ఇప్పుడు బెంగాల్ వంతు
- మాల్దా సభలో తృణమూల్‌ను ఏకిపారేసిన ప్రధాని మోడీ




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బెంగాల్ ప్రజల పట్ల ఏమాత్రం కనికరం లేని అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సాగనంపే సమయం వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడి చొరబాట్లకు తృణమూల్ అండగా నిలవడం పెద్ద సమస్యగా మారిందన్నారు. బీజేపీ అభివృద్ధి మోడల్‌ను జెన్‌జీ తరం విశ్వసిస్తోందని.. ఈసారి బెంగాల్ ప్రజలు మార్పు కోరుతూ బీజేపీకి పట్టం కడతారనే -మిగతా2లో

# తుగ్లక్ పాలన ఏంటో చూస్తున్నాం

సికింద్రాబాద్ అస్తిత్వం దెబ్బతీసేలా చర్యలు
సికింద్రాబాద్‌పై పోరాటం ఆపేది లేదు
ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్, సికింద్రాబాద్ కు ఎంతో చరిత్ర ఉందని.. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని తొలగించే విధంగా చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తుగ్లక్ గురించి పుస్తకాల్లో చదువుకున్నాం.. ప్రత్యక్షంగా తుగ్లక్ -మిగతా2లో

# లక్కీడ్రా లపేరుతో మోసలు

**-అలాంటి వారిని బొక్కలో తోస్తాం -ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే**
**-నగరపోలీస్ కమిషనర్ సజ్జన్నార్ హెచ్చరిక**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సోషల్ మీడియాలో లక్కీ డ్రాల పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. కార్లు, బైకులు, ప్లాట్లు,డీజేలు ఇస్తామంటూ ఆకర్షణీయ ప్రకటనలతో అమాయకులను మోసం చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ మేరకు ’ఎక్స్’ వేదికగా ట్వీట్ చేశారు. ఇటీవల సోషల్ మీడియా -15లో

## పట్టాలకెక్కిన తొలి వందేభారత్ స్లీపర్

మాల్దాలో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని



# నల్గొండ ఇక కార్పొరేషన్...

**-మొదటి పేజీ తరువాయి:** నల్గొండ పట్టణానికి మున్సిపల్ కార్పొరేషన్ హోదా లభించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నల్గొండను కార్పొరేషన్‌గా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల తరఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో నల్గొండను ఒక 'సూపర్ స్మార్ట్ సిటీ'గా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. కార్పొరేషన్ హోదా రావడంతో ఇకపై అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా నిధులు పొందే అవకాశం కలిగిందని మంత్రి కోమటిరెడ్డి వివరించారు. కేవలం 25 నెలల్లోనే ఈ హోదాను సాధించామని, దీనివల్ల గతంతో పోలిస్తే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో చేపట్టనున్న అభివృద్ధి ప్రణాళికలను కూడా ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ రోడ్లు, సెంట్రల్ లైటింగ్‌తో పాటు రూ.700 కోట్లతో ఓఆర్ఆర్, ధర్వేశిపురం వరకు 6 లైన్ల రహదారి నిర్మిస్తామని తెలిపారు. అలాగే, ఏఎంఆర్‌పీ కాలువల లైనింగ్ కోసం రూ.450 కోట్లు కేటాయించనున్నట్టు వెల్లడించారు. బ్రహ్మంగారి గుట్ట – లతీఫ్ సాబ్ దర్గా గుట్టలను కూడా అభివృద్ధి చేయనున్నట్టు చెప్పారు. రాజకీయాలకు అతీతంగా నల్గొండను హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్పొరేషన్ అభివృద్ధికి శాంతి, సామరస్యాలతో అందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# అర్వపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**-మొదటి పేజీ తరువాయి:** ఈ ప్రమాదంలో ఇద్దరు టీచర్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురు ఉపాధ్యాయులు తీవ్రంగా గాయపడ్డారు. మొత్తం ఐదుగురు ఉపాధ్యాయులున్న కారు.. స్కూల్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. సంక్రాంతి సెలవుల అనంతరం.. శనివారం స్కూళ్లు తెరుచుకోవడంతో రోజువారీ విధుల్లో భాగంగా నల్గొండ నుంచి సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలోని ప్రభుత్వ పాఠశాలకు కారులో బయలుదేరారు. అయితే.. అర్వపల్లి వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి పల్టీలు కొట్టి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు ఉపాధ్యాయుల్లో కస్తూర్బా గాంధీ ఏఎస్‌వో కల్పన అక్కడికక్కడే మృతి చెందారు. హెడ్‌మాస్టర్ గీత పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే ఆమె ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన మిగిలిన ముగ్గురు ఉపాధ్యాయులు ప్రస్తుతం.. సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే.. డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంక్రాంతి సెలవుల అనంతరం శనివారం నుంచి పాఠశాలలు ప్రారంభం కావడంతో తుంగతుర్తిలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ఓ కారులో తుంగతుర్తికి వెళ్తున్నారు. ఈ క్రమంలో అరవపల్లి వద్ద కారు అదుపుతప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తుంగతుర్తి కస్తూర్బా విద్యాలయంలో ఎస్వోగా పనిచేస్తున్న కల్పన (40) అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న గీతకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో తుదిశ్వాస విడిచారు. డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరు ఉపాధ్యాయులకు గాయాలు కావడంతో 108లో సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించారు.

# ఇక సంగారెడ్డి నుంచి పోటీ చేసేది లేదు

**-మొదటి పేజీ తరువాయి:** తాను జీవితంలో సంగారెడ్డి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయనంటూ ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ' ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీని.. నేను సంగారెడ్డికి పిలిచి అవమానించానేమో అని ఫీల్ అయ్యాను. నాకోసం ఆయన సంగారెడ్డికి వచ్చారు. నన్ను గెలిపించాలని గట్టిగా ప్రచారం చేశారు. అంతగా ఆయన ప్రచారం చేసినప్పటికీ ఇక్కడి ప్రజలు నన్ను ఓడించారు. నేను చాలా ఆవేదన చెందాను. అందుకే సంగారెడ్డిలో నేను ఎమ్మెల్యేగా జీవితంలో పోటీ చేయను' అని అన్నారు. రాహుల్ గాంధీ నా భుజంపై చేయివేసి జగ్గారెడ్డిని గెలిపించాలని అడిగితే.. నన్ను ఇక్కడి వారు ఓడించారు. నా జీవితంలో ఈ ఓటమి మరిచిపోలేనిది. నా ఓటమికి కారణం పేద ప్రజలు కాదు. సంగారెడ్డిలోని మేధావులు, కొందరు పెద్దలు మాత్రమే. రేపటి రోజు సంగారెడ్డిలో నా భార్య నిర్మలా పోటీచేసినా నేను ప్రచారానికి రాను. భవిష్యత్తులో రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లి ప్రచారం చేస్తాను. కానీ.. సంగారెడ్డిలో మాత్రం చేయను' అంటూ జగ్గారెడ్డి సంచలన కామెంట్స్ చేశారు.

# తుగ్లక్ పాలన ఏంటో చూస్తున్నాం

**-మొదటి పేజీ తరువాయి:** ప్రత్యక్షంగా తుగ్లక్ అంటే ఎలా ఉంటాడో కనిపిస్తుందని విమర్శించారు. మొట్టమొదటి పని టీఎస్‌ను టీజీగా చేశారు.. దీనివల్ల ఏ పేదవాడికి న్యాయం జరిగిందో తెలియదు.. తెలంగాణ తల్లిని తీసేసి కాంగ్రెస్ తల్లిని తీసుకొచ్చి పెట్టారన్నారు. ప్రజల దగ్గరికి పాలన పోవాలని అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాలని వీకేంద్రీకరణను ఒక విశాల దృక్పథంతోనే కేసీఆర్ ప్రారంభించారని.. కొత్త గ్రామాలు మండలాలు రెవెన్యూ డివిజన్లు జిల్లాలను ఏర్పాటు చేశారన్నారు. 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చారని.. హైదరాబాదులోనూ వార్డులను జోన్లను పెంచడం జరిగిందన్నారు. వాటికి అభివృద్ధి నిధులను కూడా అధికంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ సికింద్రాబాద్ అనేది తెలంగాణ ప్రజల గొప్ప అస్తిత్వం చిహ్నాలు.. కానీ రేవంత్ రెడ్డి తీసుకున్న తుగ్లకు నిర్ణయం వలన సికింద్రాబాద్‌కి చారిత్రక గుర్తింపు పూర్తిగా పోయేటట్లు ఉన్నదని అభిప్రాయపడ్డారు. సికింద్రాబాద్లోని అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై.. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రజలంతా సంఘటితమై.. మా పార్టీని ఆహ్వానించడం జరిగిందని.. అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు మొత్తం మా పార్టీకి చెందిన వార అన్నారు. సికింద్రాబాద్లో పుట్టిన బిడ్డలుగా సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్నారు.. అధికారం ఇచ్చింది పట్టణాల అస్తిత్వాలను ప్రజల అస్తిత్వాలను గుర్తు లేకుండా చేరుపడం కోసం కాదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.. 'అధికారం ఇచ్చింది గ్యారెంటీలను అమలు చేయడానికి అధికారం ఇచ్చింది ప్రజలు వారికి మంచి చేయాలని.. కానీ ఇలాంటి ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేయడం లేదు.. హైదరాబాద్ నగరంలో రెండు సంవత్సరాలుగా ఒక్క ఇటుక కూడా పెట్టలేదు.. ఒక్క రోడ్డు కూడా వేయలేదు ఒక ఇల్లు కూడా కట్టలేదు.. కానీ నగరం మొత్తం తన విధ్వంసం ప్రణాళికలతోని ముందుకు పోతున్నారు.. ఈరోజు శాంతి ర్యాలీ పేరుతో సికింద్రాబాద్ ప్రజలు ప్రజాప్రతినిధులు ఒక కార్యక్రమాన్ని శాంతియుతంగా చేపట్టారు..

# పట్టాలకెక్కిన తొలి వందేభారత్ స్లీపర్

**-మొదటి పేజీ తరువాయి:** భారత్‌లో తొలి వందేభారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో జరిగిన కార్యక్రమంలో ఈ అధునాతన రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. రైలు లోపలికి వెళ్లి అందులోని సౌకర్యాలను ప్రధాని పరిశీలించారు. పశ్చిమ బెంగాల్‌లోని హౌడా- నుంచి అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య ఈ రైలు రాకపోకలు సాగించనుంది. వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.మీ. గరిష్ఠ వేగాన్ని సాధించగలిగింది. రైల్వే భద్రత కమిషనర్ (సీఆర్ఎస్) సమక్షంలో కోటా (రాజస్థాన్) నుంచి నాగ్దా (మధ్యప్రదేశ్) మధ్య తుది పరీక్షలు నిర్వహించగా రైలు ఈ వేగాన్ని చేరుకుంది. గాజు గ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా ఈ రైలింజిన్‌లో ఉంచినా.. రైలు గరిష్ఠ వేగాన్ని చేరుకున్నప్పుడు కూడా ఏమాత్రం నీళ్లు తొణకకపోవడాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలో సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఈ రైల్లో 16 కోచ్‌లు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన (ఏసీ) స్లీపర్ బెర్తులు, అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, నిప్పును గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి. విమానంలో ప్రయాణించిన అనుభూతిని కలిగించేలా ఇందులో సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ఇందులో కనీస ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. ఆర్ఏసీ, వెయిటింగ్ లిస్ట్ వంటి వాటిని ఇందులో అనుమతించరు.

# పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు

**-మొదటి పేజీ తరువాయి:** రూ.23 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ, ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఉద్ధండాపూర్ జలాశయం భూ నిర్వాసితులకు నిధులు చెల్లించలేదు. సంగంబండ వద్ద బండ పగుల గొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. గతంలో పాలమూరు జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. జిల్లాలోని ప్రాజెక్టుల గురించి అడగలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. భాజపా ఎంపీలు రాష్ట్రానికి ఐఐఎం సాధిస్తే.. పాలమూరు జిల్లాలోనే భూమి ఇచ్చే బాధ్యత నాదని అన్నారు. పాలమూరు జిల్లాను వెనకబడిన జిల్లాగా ఇంకా ఎన్నాళ్లు చూపించాలి? పదేళ్లలో రూ.1.80లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ.. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటి పూర్తి చేశారు.. అది మూడేళ్లకే కుప్పకూలింది. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత నాది. ఇవాళ రాష్ట్రంలో 3.50 కోట్ల మంది పేదలకు రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తున్నాం. గతంలో పదేళ్ల పాటు పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. మారీచ, సుబాహులు ఏ రూపంలో వచ్చినా ఈ సారి ప్రజలు తరిమి కొడతారని సీఎం అన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని, తమ ప్రభుత్వం కూడా వాటికే ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సీఎం భూమి పూజ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులే ఇప్పటికీ జీవనాధారం అయ్యాయన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ఉండేదని, భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు పేదలకు పంచేందుకు ప్రభుత్వం వద్ద భూమి లేదని, ఇప్పుడు చేయగలిగింది మంచి విద్య అందించటమేనన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. నిబద్ధత లేని చదువు వల్ల ప్రయోజనం ఉండదని, ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలని సూచించారు. 25 ఏళ్లు కష్టపడి చదివితే.. 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జనవరి 28 నుండి 31వరు మేడారం జాతర

**-మొదటి పేజీ తరువాయి:** రెండవ రోజున 29నసమ్మక్కను చిలుకల గుట్ట నుండి పూజార్లు తీసుకోని వచ్చి గ్దదెపై ప్రతిష్టింప చేస్తారు. మూడో రోజున శుక్రవారం పూర్తి మొక్కుల చెల్లింపు, నాలుగవ రోజు సాయంత్రం దేవ దేవతలను తిరిగి వన ప్రవేశం చేస్తారు. వంశపారంపర్యంగా వస్తున్న ఆదివాసులే పూజార్లు కావడం ఈ జాతర పూర్తిగా ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం నిర్వహించడం ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లము) నైవేద్యంగా సమర్పించుకుంటారు. తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లాలో జరిగే అతిపెద్ద, విశిష్ట ఆదివాసిల జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జరుగుతుంది. ఈ సంవత్సరం జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల నుంచి సుమారు కోటిన్నరకు పైగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఇది ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరొందింది. 12వ శతాబ్దంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల ప్రాంతంలోని పొలవాసను పాలించే ఆదివాసి దొర మేడరాజు ఏకైక కుమార్తె సమ్మక్కను ఆయన మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజు కిచ్చి వివాహం చేశారు. ఈ దంపతులకు సారలమ్మ, జంపన్న ఇద్దరు సంతానం. కాకతీయులకు ప్రతీ సంవత్సరం చెల్లించే కప్పం కట్టలేదన్న కారణంతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తుతాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేదరాజు మేడారం పోయి అజ్ఞాత వాసం గడుపుతుంటాడు. మేడారాన్ని పాలించే పగిడిద్దరాజు కాకతీయుల సామంతునిగా వుంటూ కరువు కాటకాల కారణంగా కప్పం కట్టలేక పోతాడు. కప్పం కట్టకపోవడం, మేదరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ ఆదివాసిల సార్వభౌమునికి వ్యతిరేకంగా తిరుగుబాటు భావాజాలాన్ని నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణాలతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంపై దండెత్తుతాడు. సాంప్రదాయ ఆయుధాలు ధరించి పోరాడిన పగిడిద్దరాజు, సమ్మక్క, సారక్క, జంపన్న, గోవిందరాజులు విరోచితంగా పోరాటం చేసినప్పటికీ సుశిక్షుతులైన అపార కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజులు యుద్ధంలో మరణిస్తారు. పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్మహత్యకు పాల్పడతాడు. అప్పటి నుంచి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది.ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్ప తిప్పలు పెడుతుంది. ఆదివాసి మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాపరుద్రుడు ఆశ్చర్యచకితుడు అవుతాడు. చివరికి సమ్మక్కను కాకతీయుల సైన్యం వెనుక వైపు నుండి బరిసెతో పొడుస్తారు. శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుకల గుట్టవైపు వెళుతూ మార్గమధ్యములోనే అదృశ్యమవుతుంది. సమ్మక్కను వెతుక్కుంటూ వెళ్ళిన అనుచరులకు ఆమె జాడ కనిపించలేదు. కానీ ఆ ప్రాంతంలో ఒక పుట్ట దగ్గర పసుపు, కుంకుమలు గల కుంకుమ భరణ లభిస్తుంది. దాన్ని సమ్మక్కగా భావించి అప్పటి నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున సమ్మక్క – సారలమ్మ జాతరను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. గిరిజనుల ఆచారం మేరకు ఈ సంప్రదాయ జాతరకు ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది. గద్దెలను కొత్తగా నిర్మించింది. ఈ పనులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదివారం ప్రారంభిస్తారు.

# నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సిఎం పర్యటన

**-మొదటి పేజీ తరువాయి:** వ్యవసాయ మార్కెట్ ప్రారంభంతో పాటు మున్నేరు లింక్ కెనాల్ ప్రారంభిస్తారు. కూసుమంచిలో వందపడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తారు. ఇకపోతే వరంగల్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారు. మేడారంలో అమ్మవారి గద్దెలను ప్రారంభిస్తారు. అనంతరం మేడారంలో కేబినేట్ భేటీ ఉంటుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంత్రులంతా అక్కడికి చేరుకుంటారు. మేడారంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఇప్పటికే పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు. జనవరి 18న మేడారంలో దేవాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం విచ్చేయనున్నారని తెలిపారు. ఇక్కడే కేబినెట్ సమావేశం సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేబినేట్‌లో పలు కీలక అంశాలు చర్చించనున్నారు. అలాగే మున్సిపల్ ఎన్నికలపైనా చర్చిస్తారని సమాచారం. ఇకపోతే మేడారం వాట్సప్ చాట్ బాత్‌తోపాటు మొబైల్ యాప్‌నూ విడుదల చేశారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో హెల్త్ క్యాంప్, టాయిలెట్ బాక్సులు, రూట్ మ్యాప్‌లు, ట్రాఫిక్ అప్‌డేట్‌లు, సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ, నీటి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాల సమాచారం కోసం వాట్సాప్ నంబర్ 7658912300 అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సీతక్క వివరించారు.

# మున్సిపల్ ఎన్నికలకు బిజెపి సన్నద్ధం

**-మొదటి పేజీ తరువాయి:** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చేసిన కృషిని ఆయన అభినందించారు. దాదాపు 5 వేల సర్పంచ్ స్థానాలకు పోటీ చేశామని.. గతంలో కంటే బీజేపీ సర్పంచ్‌ల సంఖ్య పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ బలోపేతమైందని.. ఇందుకు ఈ ఫలితాలే నిదర్శనమని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ త్వరలో ముక్కలవుతుందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తెలంగాణ బీజేపీ చీఫ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లడం, సభలు నిర్వహించడం తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం కమిషన్‌గా మారిపోయిందని, పారిశ్రామికవేత్తలను బెదిరిస్తుందని ఆరోపణలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు పెద్దఎత్తున నిధులు అందిస్తోందని.. వాటితోనే అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రాజెక్టులకు, విద్యాలయాలకు భూమి కేటాయించడం లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఏమీ చేయలేదని రాంచందర్ రావు విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధికి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం లేదని, కేంద్ర నిధులతోనే చేయవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర పథకాలపై అబద్దాలు ప్రచారం చేస్తోందని.. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో కేంద్ర పథకాలను తీసుకెళ్లాలని సూచించారు. ఇటీవల త్రివేంద్రం ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేశామని.. కేరళలో కార్యకర్తలపై దాడులు జరిగినా పట్టువదలకుండా పనిచేశామని, ముంబై కార్పొరేషన్‌లోనూ గెలిచామని గుర్తుచేశారు. బీఎంసీ ఎన్నికల్లో 29 మున్సిపాలిటీల్లో 25 స్థానాల్లో బీజేపీ గెలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలన్నారు రాంచందర్ రావు. ప్రజల సేవకు కమిట్మెంట్‌తో పనిచేస్తామని, ప్రజలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీలకు కేటాయించిన ప్రాంతాల్లో నాయకులు అక్కడే ఉండాలని, బీజేపీ జెండాను ఎగురవేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పిలుపునిచ్చారు.

# తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది

**-మొదటి పేజీ తరువాయి:** బృహన్ ముంబై ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం అనంతరం తొలిసారి పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. ఈ ఏడాది ప్రథమార్ధంలో బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. రాష్ట్రంలో అవినీతి కారణంగా కేంద్ర పథకాల ప్రయోజనాలు.. పేద ప్రజలకు చేరడం లేదని ప్రధాని ఆరోపించారు. బెంగాల్‌లోని పేదలందరికీ సొంత ఇళ్లు, ఉచిత రేషన్‌తో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలన్నదే తన కోరిక అని అన్నారు. పేద ప్రజల కోసం పంపిన సొమ్ములను టీఎంసీ నేతలు లూటీ చేస్తున్నారన్నారు. 'టీఎంసీ ప్రభుత్వం నాకు, బెంగాల్ ప్రజలకు శత్రువుగా మారుతోంది' అని తీవ్రంగా ఆక్షేపించారు మోదీ. బెంగాల్ విజన్‌తోనే 2047 నాటికి అభివృద్ధి భారత్ విజన్ సాకారమవుతుందని ప్రధాని అన్నారు. ఒడిశా, త్రిపుర, అస్సాం, బిహార్‌లో బీజేపీ వరుస విజయాలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు బెంగాల్‌లో సుపరిపాలనకు సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో బీజేపీ ఇటీవల చారిత్రక విజయం సాధించిందని, ముఖ్యంగా ముంబై పురపోరు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిందని గుర్తుచేశారు. 'ఈసారి బెంగాల్లో మార్పు అవసరముందని నేను చెబుతాను.. బీజేపీ సర్కార్ కావాలి' అని మీరు చెప్పండి.. అంటూ సభికులను మోదీ ఉత్సాహపరిచారు. కేంద్ర పథకాలను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని అడ్డుకోవడంపై విమర్శలు గుప్పిస్తూ.. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అడ్డుకున్న ఏకైక రాష్ట్రం బెంగాల్ అని, పేద ప్రజలకు ఎలాంటి పథకాలు అందనీయడం లేదని మోదీ చెప్పారు. ఇలాంటి క్రూర ప్రభుత్వానికి గుడ్‌బై చెప్పే సమయం వచ్చిందన్నారు. మాల్దాలో ఫ్యాక్టరీలు లేకపోవడంతో మాల్దా, ముర్షిదాబాద్ ప్రజలు ఉద్యోగాల కోసం వలసలు వెళ్తున్నారని, మామిడి రైతులు ప్రభుత్వ విధానాలు, వరదల సమయంలో చూపిస్తున్న నిర్లక్ష్యంతో ఎంతో నష్టపోతున్నారని అన్నారు. గంగా, ఫులాహార్ నదీ తీర కోత కారణంగా వేలాది మంది ఇళ్లు కోల్పోయారని, రక్షణ గోడ కోరుతూ ప్రజలు చేస్తున్న ఆర్తనాదాలను టీఎంసీ సర్కార్ ఖాతారు చేయడం లేదని విమర్శించారు. కేంద్రం పంపిన వరద సహాయక నిధులు లబ్దిదారులకు చేరలేదని కాగ్ నివేదకలు కూడా చెబుతున్నాయని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ అనుచిత విధానాలకు స్వస్తి చెప్పి, వరదల నివారణకు సమగ్ర పరిష్కారం కల్పిస్తామని, మామిడి సాగు చేసే మాల్దా రైతుల కోసం కోల్డ్ స్టోరేజీ సౌకర్యం కల్పించి ఆర్థికంగా బలపడేలా చేస్తామని హామీ ఇచ్చారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
ఆదివారం,
జనవరి 18 2026
కరీంనగర్


# ఘనంగా నోపా క్యాలెండర్--2026 ఆవిష్కరణ

-స్థానిక సంస్థలలో ఏ బి సి డి బీసీ రిజర్వేషన్లు వర్గీకరణకు డిమాండ్

-నాయి ప్రతిభ పురస్కారాల ప్రధానం

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 17( తెలంగాణ పత్రిక)






స్థానిక లయన్స్ క్లబ్‌లో నాయి బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (నోపా) ఆధ్వర్యంలో క్యాలెండర్--2026 ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో ఉత్తీర్ణులైన నాయి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నోపా జిల్లా అధ్యక్షులు ఎలమందల కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, గత 13 ఏళ్లుగా నిరంతరంగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రోత్సహించే దిశగా ప్రతి సంవత్సరం పురస్కారాలు అందజేస్తూ వారి ప్రతిభను వెలుగులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రిటైర్డ్ డీఎస్పీ శ్రీ వనపర్తి లక్షపతి మాట్లాడుతూ, నాయి బ్రాహ్మణులు అనాదిగా అనేక రంగాల్లో వెనుకబడటానికి ప్రధాన కారణం విద్యలో లోటేనని పేర్కొన్నారు. విద్యే జీవిత గమనాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధమని, చదువులో ముందుంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. నాయి విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలను ఎల్లవేళలా అందించేందుకు తాను సిద్ధంగా ఉంటానని భరోసా ఇచ్చారు. మరో ముఖ్య అతిథి ఖానాపురం ఎంపీడీవో అద్వైత మాట్లాడుతూ, ఎవరైనా ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే చదువే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. తాను వివాహం అనంతరం కూడా లక్ష్యాన్ని వదలకుండా చదువును కొనసాగించి ఉద్యోగ అవకాశాల కోసం కృషి చేశానని, గ్రూప్--1 వంటి ఉన్నత ఉద్యోగాలే లక్ష్యంగా పెట్టుకుని యువత ముందుకు సాగాలని సూచించారు. వ్యక్తిగతంగా ఎదగడమే కాకుండా, కుటుంబానికి, సంఘానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. తదుపరి పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సన్మానించి మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అలాగే ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక మల్లయ్య, ఎడ్ల కొమురయ్య, ఉపాధ్యక్షులు లింగంపల్లి దయానంద్, ఉల్లందుల వెంకటేశ్వర్లు, కొండూరు వెంకన్న, జంపాల విక్రమ్, జంపాల గంగ, జంపాల యాకయ్య, ఎర్రనాగి రామ్మూర్తి, కుమ్మరి కుంట్ల మౌనేందర్, కుమ్మరి కుంట్ల కృష్ణమూర్తి, తక్కల్లపల్లి వీరభద్రం, నేల పోగుల దుర్గయ్య, ఉల్లందుల కనకయ్య, జంపాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఇటీవల ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బుర్గంపాడు సి హెచ్ సి ఆసుపత్రి చరిత్రలో మొట్టమొదటి సిజేరియన్ ఆపరేషన్ చేసిన వైద్యులు

-జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో ప్రసూతి సేవలు, ప్రసూతి వైద్యులనీ నియమించి జిల్లా నలుమూలల ప్రసూతి సేవలు అందిస్తున్న జిల్లా టీవీవీపీ అధికారులు

-ఆసుపత్రి పురోగతి పై హర్షం వ్యక్తం చేసిన ఎం ఎల్ ఏ పాయం, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ , డీసీ హెచ్ ఎస్ డా.రవి బాబు, స్థానిక ప్రజలు

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 17 ( తెలంగాణ పత్రిక)



నేడు బుర్గంపాడు ఆసుపత్రి చరిత్రలో మొట్టమొదటి సీజేరియన్ (పెద్దాపెరేషన్) చేసి ఆసుపత్రి వైద్యులు చరిత్ర సృష్టించారు. సారపాక కి చెందిన బానోత్ మమత అనే 26 ఏళ్ల మహిళకి మొదటి కాన్పు సీజేరియన్ కాగా రెండో కాన్పు కోసం బుర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవశీ కోసం చేరగా పరీక్షించిన ప్రసూతి వైద్యురాలు డా అనూష లక్ష్మి నేడు సిజేరియన్ ఆపరేషన్ చేసి పండంటి 3 కేజీల మగబిడ్డకు పురుడుపోసారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గా ఉన్న ఆసుపత్రి ని 2022 లో వైద్య విధాన పరిషత్ లోకి 30 పడకల ఆసుపత్రి గా మార్చారు. కాకపోతే 30 పడకల కి సరిపడా భవనం, మౌలిక సదుపాయాలు మంజూరు కాలేదు. స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచన మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ చూపి ఆసుపత్రికి కావలసిన మౌలిక సదుపాయాలు, ఆపరేషన్ థియేటర్ కి అవసరమైన పనిముట్లు సమకూర్చారు. జిల్లా ఆసుపత్రుల ప్రధాన సమన్వయ అధికారి డాక్టర్ రవి బాబు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గతం లో ఇద్దరు ఎంబీబీఎస్ వైద్యులను, ఇటీవలే ఒక ప్రసూతి వైద్యురాలిని నియమించారు. అలాగే 24 గంటల వైద్య సదుపాయాలు, రక్త పరీక్షల యంత్రాలు, డెంటల్ పరికరాలు ఏర్పాటు చేశారు. వైద్యులు అందుబాటులో లో ఉండడం తో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. సుమారు రెండు కోట్ల డీఎంఎఫ్టీ నిధులతో నూతన ఆసుపత్రి భవంతి ని ఆరునెలల క్రితం స్థానిక ఎం ఎల్ ఏ ప్రారంభించగా నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆసుపత్రికి లో మొట్టమొదటి సీజేరియన్ ఆపరేషన్ జరగడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. మెరుగైన సేవలు అందించేందుకు కృషి-ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ముక్కంటేశ్వరావు గత ఒక సంవత్సరం నుండి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు విజయవంతంగా జరుగుతున్నాయని,ఇప్పుడు పెద్దపరేషన్ చేయడం వల్ల పరిసర గ్రామాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ అవుతున్నాయని, సేవలు మెరుగు పరచడానికి ఎం ఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు,జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారని, డీసీఎచ్ఎస్ రవి బాబు నిరంతర పర్యవేక్షణ లో అన్ని విధాలుగా ఆసుపత్రి ని అభివృద్ధి చేస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ముక్కంటేశ్వరావు తెలిపారు.

సేవలు మరింత విస్తృతం చేస్తాశీ -డీసీ ఎచ్ ఎస్ రవి బాబు ఇటీవలే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చర్ల మరియు జిల్లాలో ఇతర వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల పనితీరును రాష్ట్ర సచివాలయం లో సమీక్షించి వైద్య సిబ్బంది ని జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవలను ప్రత్యేకంగా అభినందించారనీ,ఏ జిల్లా లో లేని విధంగా ఈ ఆపరేషన్ తో జిల్లాలో లోని ఉన్న ఏడు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో సైతం ఆపరేషన్ థియేటర్ సేవలు, ప్రసూతి సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చినట్టు అయిందని డీసీ ఎచ్ ఎస్ రవి బాబు తెలిపారు. త్వరలోనే బుర్గంపాడు లో డయాలిసిస్ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని అతి త్వరలోనే నూతన ఆసుపత్రి భవంతి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. బుర్గంపాడు ప్రజలు సిజేరియన్ ఆపరేషన్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఇక లేదని ఆయన చెప్పారు. ఈ ఆపరేషన్ లో ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు పిల్లల వైద్య నిపుణులు డా ముక్కంటేశ్వరావు, ప్రసూతి వైద్యురాలు అనూష లక్ష్మి, మత్తు డాక్టర్ డా రామ్ ప్రసాద్,నర్సింగ్ ఆఫీసర్ రేవతి,కరుణశ్రీ,పద్మ,జ్యోతి, నర్సింహా , కవిత ఇతర సిబ్బంది పాల్గొనగా, ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు, ఎంపీ బలరాం నాయక్, టీవీవీపీ రాష్ట్ర కమీషనర్ డా అజయ్ కుమార్ , జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ , డా రవి బాబు సిబ్బంది ని అభినందించారు

# ఆర్కిటెక్చర్ కోర్సు, కెరీర్ అవకాశాలపై అవగాహన

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 17 తెలంగాణ పత్రిక





ఆర్కిటెక్చర్ విద్య, కెరీర్ అవకాశాల గురించి ఇంటర్మీడియెట్ విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించే లక్ష్యంతో, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (జీఎస్ఏ) డిసెంబర్ 2025 నుంచి జనవరి 2026 వరకు పలు ఔట్ రీచ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది. మదీనగూడలోని జెన్ సిస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆర్కిటెక్చరల్ మోడల్స్, డ్రాయింగులు, ముఖాముఖి ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. అలాగే ఆచరణాత్మక, సృజనాత్మక అన్వేషణను ప్రోత్సహించే మందల ఆర్ట్ వర్క్‌షాపును కూడా నిర్వహించారు. మొత్తం 168 మంది జెన్ సిస్ విద్యార్థులు, ఎనిమిది మంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తరువాత, శ్రీ స్వామినారాయణ గురుకుల్ నుంచి దాదాపు 250 మంది విద్యార్థులు, శ్రీ చైతన్య బాలురు (వివిధ సెషన్లలో 300, 500, 300 మంది), బాలికల (855 మంది) కోసం వరుస ఔట్ రీచ్ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు విశ్వవిద్యాలయ ప్రాంగణ అభవాలను, ఆర్కిటెక్చర్ విద్యపై ఆచరణాత్మక అవగాహనను, డిజైన్ ఆలోచనను పెంపొందించడంతో పాటు విభిన్న కెరీర్ అవకాశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాలన్నింటినీ గీతం ఆర్కిటెక్చర్ అధ్యాపకులు ఆర్.అభిషేక్ కుమార్ సింగ్, ఆర్.స్నిగ్ధరాయ్ సమన్వయం చేశారు. ఇవన్నీ గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ యొక్క విద్యాపరమైన అవగాహన, కెరీర్ మార్గదర్శనం పట్ల నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయనడంలో అతిశయోక్తి లేదు.

# జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి నూతన సూపరింటెండెంట్‌గా డా,, రమేష్

-నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తా..

హుజురాబాద్ జనవరి 17 (తెలంగాణ పత్రిక)



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ ప్రజలకు ఇది నిజంగా ఒక మంచి వార్త,50 పడకల జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డా. రమేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు, రోగులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైద్య రంగంలో అనుభవం కలిగిన డా. రమేష్ బాధ్యతలు చేపట్టడంతో ఆసుపత్రిలో వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ప్రత్యేకించి పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా డా. రమేష్ పనిచేస్తారని ఆశిస్తున్నారు. ఆసుపత్రిలో సిబ్బంది సమన్వయం, రోగులకు మెరుగైన సేవలు, పరిశుభ్రత, ఔషధాల లభ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తారని తెలుస్తోంది.డా. రమేష్ నియామకంతో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందడంతో పాటు, పరిసర గ్రామాల ప్రజలకు కూడా మెరుగైన వైద్య సేవలు అందనున్నాయనే నమ్మకం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది డా. రమేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో ఆసుపత్రి మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

# కామారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్‌లో ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం




కామారెడ్డి టౌన్,జనవరి 17 ( తెలంగాణ పత్రిక )

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అడ్వకేట్స్ ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలు ఇందిరా గాంధీ స్టేడియంలో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.సీనియర్ న్యాయవాదులు, ప్రభుత్వ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. న్యాయవాదుల మధ్య క్రీడాంగం ఉత్సాహాన్ని పెంపొందించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. బ్యాటింగ్, బౌలింగ్‌లో అందరూ తమ నైపుణ్యాలు ప్రదర్శించుకునే అవకాశం లభించింది.ఈ పోటీలు రిపబ్లిక్ దినోత్సవానికి ముందు న్యాయస్థాన కుటుంబం ఐక్యతను పెంచుతూ, విశ్రాంతి క్షణాల్లో క్రీడల ఆనందాన్ని అందిస్తాయని నిర్వాహకులు తెలిపారు. మరిన్ని మ్యాచ్‌లు రానున్నాయి.

# ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ అందజేత




గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 17

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ మండల నాయకులతో కలసి శనివారం రోజున ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ 625 కోట్లు ఖర్చు చేసి 2.0 ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా దేశంలో 25 లక్షల మంది ఆడపడుచుల కళ్ళలో వెలుగులు నింపడానికి ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టడంతోపాటు గతంలో 10.58 కోట్ల మంది అర్హులైన మహిళలకు ఉచిత LPG గ్యాస్ పంపిణీ చేయడం పాటు వారికి 300 రూపాయలు సబ్సిడీని అందిస్తున్నటువంటి భారత ప్రధాని విశ్వ గురువు నరేంద్ర మోడీ కి గంభీరావుపేట మండల శాఖ పక్షాన ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మహిళలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ ఆడెపు రవీందర్ సర్పంచులు బండ సుకన్య దేవయ్య పొన్నాల మహేష్ ఉపసర్పంచ్ నవీన్ కుమార్ నాయకులు దేవేందర్ యాదవ్ దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ పత్తి స్వామి రాజు నర్సింలు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ కృష్ణ కాంత్ రాజు మహేష్ దుర్గేష్ దేవేందర్ యాదవ్ నర్సింలు బాలయ్య రాజిరెడ్డి దేవరాజు రాకేష్ నారాయణ ఎల్లం రవీందర్ శ్రీనివాస్ చారి చంద్రం యాదవ్ రాజు రవీందర్ నాయక్ నవీన్ రాజు నాయకులు పాల్గొన్నారు

# భీమారం మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ముంబై బీ ఎం సీ గెలుపు సంబరాలు



భీమారం తెలంగాణ పత్రిక జనవరి 17

భీమారం మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ముంబై బీ ఎం సీ గెలుపు సంబరాలు భారతీయ జనతా పార్టీ భీమారం మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ ముంబై బీఎంసీ ఎన్నికల్లో సాధించిన చారిత్రక విజయాన్ని జరుపుకుని గెలుపు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి, మిఠాయి పంపిణీ చేశారు.నాయకులు మాట్లాడుతూ, ఈ భారీ విజయాన్ని అందించిన ముంబై బి యం సీ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగం శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్, సర్పంచ్‌లు దుంపల మనోజ్ రెడ్డి, ఎనుగుల లచ్చయ్య, కోటగిరి లింగం, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నడి జలపతిరెడ్డి, ఉపసర్పంచ్ జంగ మధు, సీనియర్ నాయకులు దూరిశెట్టి సత్యనారాయణ, రెబ్బాస్ మల్లయ్య, బొర్రాగల్ల సంతోష్, జలపతి రెడ్డి, బద్దం రాఘవ రెడ్డి, అరె భూమయ్య, పల్లి నర్సయ్య, నవీన్, రమేష్, మండల ఐటి సెల్ కన్వీనర్ భూమల్ల ధనుష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## బీజేపీ కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల కన్వీనర్‌గా గొడుగు శ్రీధర్ యాదవ్ నియామకం

భద్రాద్రి కొత్తగూడెం: జనవరి 17( తెలంగాణ పత్రిక)



భారతీయ జనతా పార్టీ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కీలక నియామకాలు చేపట్టింది. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల కాన్వీనర్‌గా గొడుగు శ్రీధర్ యాదవ్‌ను నియమిస్తూ జిల్లా పార్టీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా కో-- కాన్వీనర్లుగా మాడ కృష్ణ రెడ్డి, రవి నాయక్‌లను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కాన్వీనర్ గొడుగు శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా పార్టీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, అలాగే జిల్లా పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 60 డివిజన్లలో భారతీయ జనతా పార్టీ తరఫున బలమైన అభ్యర్థులు పోటీలో ఉంటారని ఆయన వెల్లడించారు. జిల్లా, రాష్ట్ర నాయకత్వం ఇచ్చే మార్గదర్శకాలు, సూచనల మేరకు సమిష్టి కార్యాచరణతో ముందుకు సాగుతూ కార్పొరేషన్‌పై బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు క్రమశిక్షణతో పనిచేసి ప్రతి డివిజన్‌లో ప్రజల సమస్యలను ప్రధానంగా తీసుకెళ్లి, అభివృద్ధి, పారదర్శక పాలన అనే బీజేపీ విధానాలను ఓటర్లకు చేరవేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ఈ నియామకాలు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని నేతలు పేర్కొన్నారు.

## హుజురాబాద్ జిల్లా సాధనకు ఒక్కరోజు రిలే నిరాహారదీక్ష

-జిల్లా ఏర్పాటు చేయకపోతే అభివృద్ధి కుంటుపడే ప్రమాదం.
-రామంచ భరత్, బోయిని సమ్మయ్య..

హుజురాబాద్ జనవరి 17 (తెలంగాణ పత్రిక)




హుజురాబాద్‌ను కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్ జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో ఒకరోజు రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ నిరాహారదీక్షలో ద్రావిడ సాంస్కృతిక కళామండలి అధ్యక్షులు రామంచ భరత్, కోరపెల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2016 నుండి హుజురాబాద్ కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు నిరంతరం ఉద్యమాలు చేస్తూ తమ ఆకాంక్షను వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. హుజురాబాద్‌ను జిల్లా కేంద్రంగా ప్రకటించకపోతే ఈ ప్రాంత అభివృద్ధి పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉందని, అన్ని వర్గాల ప్రజలకు జీవనోపాధి అవకాశాలు కరువయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజనను శాస్త్రీయబద్ధంగా చేపడతామని ప్రకటించిన నేపథ్యంలో, ప్రస్తుతం ఉన్న హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, హుస్నాబాద్, సైదాపూర్, శంకరపట్నం, వీణవంక, ఇల్లందకుంట, చిగురుమామిడి, అక్కన్నపేట మండలాలతో పాటు, కొత్తగా ఏర్పాటు చేయబోయే వావిలాల, చల్లూర్, చెల్పూర్, గొడిశాల, శనిగరం మండలాలను కలుపుకొని మొత్తం 17 మండలాలతో హుజురాబాద్ జిల్లా ఏర్పాటు చేయడానికి అన్ని అర్హతలు కలిగి ఉందని వారు పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఒకరోజు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ జిల్లా సాధన జేఏసీ, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, డీటీఎఫ్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, పీజీహెచ్ఎం వేల్పుల రత్నం, భీమోజు సదానందం, కన్వీనర్ పొడిచెట్టి వెంకటరాజం, ముక్కెర రాజ, తునికి సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్, రామ్ రాజేశ్వర్, ఆర్టీసీ రవీందర్, పులి జగన్నాథం, మాజీ ఎంపీపీ వెంకటరాజం, ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం

– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శక్తిని పెంచుదాం
– కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ టౌన్,జనవరి17(తెలంగాణ పత్రిక)



కొత్తపెల్లి వెలిచాల ప్రజా కార్యాలయంలో వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో రేకుర్తి నుంచి బీఆర్ఎస్ నాయకుడు నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో 200 మంది బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరినీ పార్టీలోకి ఆహ్వానించి రాజేందర్ రావు కండువాలు కప్పారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ రేకుర్తి డివిజన్ తో పాటు పరిసర ప్రాంతాల్లో ఐదారు డివిజన్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అయిందని తెలిపారు. నందెల్లి ప్రకాష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ రోజు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి రావడం అభినందనీయమని చెప్పారు. కలిసికట్టుగా అందరం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని తద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శక్తిని పెంచుతామని పేర్కొన్నారు. దీంతో పాటు కరీంనగర్ కావలసిన ఫండ్స్ సౌకర్యాలు తెచ్చుకుందామని ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేయించుకుందామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా కలిసి మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని రాజేందర్ రావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నందెల్లి ప్రకాష్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జగపతిరావు తనయుడు వెలిచాల రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రాజేందర్ రావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నగరపాలక సంస్థపై జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాజేందర్ రావు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ బిజెపి కి గట్టి బుద్ధి చెప్తామని పేర్కొన్నారు. సుదీర్ఘకాలం తర్వాత కాంగ్రెస్ పార్టీ రాజేందర్రావుకి అసెంబ్లీ ఇన్చార్జి నియమించడం ద్వారా నూతన ఉత్సాహం నెలకొందన్నారు. ఈ కార్యక్రమం లో నాందేల్లి ప్రకాష్.గారితో పాటు కేపీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ పొన్నాల తిరుపతి.రైతు సంఘం అధ్యక్షులు అస్తపురం నర్సయ్య,సీనియర్అప్తాలమిక్ ఆఫీసర్ జగన్ మోహన్,రేకుర్తి పాత 19 వ డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అవరు లత,రజక సంఘం గౌరవ అధ్యక్షులు పొన్నాల లక్ష్మన్,ప్రధాన కార్యదర్శి మునిగంటి లింగయ్య,పొన్నాల సంపత్,సబ్బు నాగరాజు,అబ్దుల్లా కూన నర్సయ్య, మద్రిపెల్లి రవి, కటిక ప్రశాంత్, నర్సింలు, కనుకయ్య, రమేష్, వినయ్ గంగారపు అశోక్,ఎండీ అబ్దుల్లా నయీమ్, మహిళా నాయకురాలు,పోలు సభిత, మాలోతు మహాలక్ష్మి విజయలక్ష్మి,షేక్ సన్వాజ్, అంజి, సంజీవ్ అల్లు, ఎండీ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో 1.3 కిలోల గంజాయి స్వాధీనం ఇద్దరు అరెస్టు

సంగారెడ్డి జనవరి 17 తెలంగాణ పత్రిక న్యూస్ ..



సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డులో శుక్రవారం రాత్రి స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 1.3 కిలోల రెండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టచేసి, వారి వద్దనున్న సరుకును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు ఈ తనిఖీలు నిర్వహిస్తామని ఈ ఆపరేషన్ లో 18 మంది సిబ్బంది టస్క ఫోర్స్ అధికారులు ఉండడం గమనార్వామం. ఎక్కడ ఏ మూల గంజాయి వాడుతున్నారని తెలిస్తే వాళ్లిపోతారు ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని పోలీసులు తెలిపారు. ఇలాంటి ఆపరేషన్లు గంజాయి గాని, ఉన్నకై సారాయి, నకిలీ మందులు, ఎవరు సప్లైలు చేసినా వెంటనే పట్టుకుని టస్క ఫోర్స్ పోలీసులు సమాచారం తెలుసుకొని వాలిపోతారు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ

కరీంనగర్ టౌన్,జనవరి17(తెలంగాణ పత్రిక)



విద్యానగర్ 48వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేకల నరసయ్య ,ఎన్ఎస్‌యూఐ నాయకులు మునిగంటి అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కరీంనగర్ కార్పొరేషన్ అర్బన్ డీసీసీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్రా రాజశేఖర్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులునాయకులు తాజ్ ఉద్దీన్ , బీసీ సెల్ టౌన్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19న ప్రజావాణి రద్దు..... జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డిజనవరి 17 తెలంగాణ పత్రిక న్యూస్ ...



ఈ నెల 19వ తేదీ (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య నేడొక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహకపనుల్లో జిల్లా అధికారులు నిమగ్నమై ఉన్న నేపథ్యంలో, ఈ నెల 19న నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో వేగం పెంచిన బీఆర్ఎస్ -- జిన్నారంలో సమన్వయ సమావేశం

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 17 తెలంగాణ పత్రిక





మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని చీు= ఫంక్షన్ హాల్‌లో ఉద్యమకారుడు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ సమన్వయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి , జిన్నారం మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ సాయి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని విజయపథంలో నడిపించేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అంతకుముందు గడ్డపోతారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైన తీరును ప్రజలకు గుర్తు చేస్తూ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఎన్నికల గ్యారంటీ కార్డు ప్రకారం ఇవ్వాల్సిన హామీల బాకీ కార్డులను ప్రతి వార్డు వరకు తీసుకెళ్లి ప్రజలకు అందించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సి.జీ.ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి , మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేష్ , స్థానిక ఇన్‌చార్జులు శ్రీనివాస్ రెడ్డి, మాణిక్ యాదవ్, జగన్నాథ్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## బెల్లాల గ్రామంలో ఉత్సవంగా క్రికెట్ పోటీలు



తెలంగాణ దినపత్రిక :జనవరి.17 బోధన్ మండలం:

బోధన్ మండల బెల్లాల గ్రామంలో సర్పంచ్ రామావత్ రాజు ఉప సర్పంచ జల్ల అన్నపూర్ణ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. గ్రామ యువత తమ క్రీడ నైపుణ్యాని ఉత్సవంగా పోటీల్లో పాల్గొన్నారు. సర్పంచ్ రాజు మాట్లాడుతూ యువకు లో క్రీడలు శారీరక దృఢత్వాని మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. క్రీడ పోటీలో యువకులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యావతోలో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగంగా తెలిపారు. గ్రామ స్థాయిలో ఈ పోటీలు నిర్వహించడం యువకులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామవత్ రాజు ఉప సర్పంచ్ జల్ల అన్నపూర్ణ వార్డ్ మెంబర్ రూప్ సింగ్ గ్రామ పెద్దలు డాక్టర్ సామయ్య, శ్రీనివాస్, బుర్రి లక్ష్మణ్, రాజేందర్, నాగులు ,కుమారస్వామి ,సిమెన్స్ ,జాకీర్ ,రఫిక్, జాన్సన్, గ్రామయువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలు ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందించాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్

నడిగూడెం జనవరి 17 (తెలంగాణ పత్రిక)




ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆశా కార్యకర్తలను,వైద్య సిబ్బందిని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో డాక్టర్ హరినాథ్ అధ్యక్షతన జరిగిన జన ఆరోగ్య సమితి సమావేశంలో ఆశా కార్యకర్తలకు ప్రభుత్వ అందించిన ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు గ్రామీణ వ్యవస్థలో వైద్య ఆరోగ్యశాఖలో ముఖ్య భూమిక పోషిస్తున్నారని,వారు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నపిల్లలకు వైద్యసేవలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. ఆశలకు యూనిఫామ్ అనేది ఒక అధికారిక గుర్తింపు అని, యూనిఫాం ద్వారా ప్రజలు ఆశాలను సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని,విధి నిర్వహణ సమయంలో ఆశాలు యూనిఫామ్ తప్పక ధరించాలని కోరారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్నా లింగయ్య,గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని మాదవి గోపినాథ్,గ్రామ కార్యదర్శి యలక ఉమారాణి,హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఎ.యన్.ఎం రాధ,ఆశా కార్యకర్తలు సైదమ్మ, సునీత, శ్రీలక్ష్మి,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు...

## మేడారం మహా జాతర భక్తుల అత్యవసర సేవలకు ఆపద్బాంధవులుగా నిలుస్తున్న 108 సిబ్బంది





**-అధికారులు,భక్తుల ప్రశంశలు.**

ఏటూరునాగారం, ఐటిడిఏ (ములుగు) జనవరి 17

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ఆసియా ఖండంలోనే అది పెద్ద గిరిజనుల జాతరగా,తెలంగాణ కుంభమేళా గా పేరుగాంచిన శ్రీ సమ్మక్క సారక్క మహా జాతర ముఖ్యమైన తేదీలు అది దగ్గరగా సమీపిస్తుండటంతో ముందస్తు మొక్కులు తీర్చు కోవడానికి రాష్ట్ర నలుమూల నుండి భక్తులు అధిక సంఖ్యలో లెక్కకు మించి వస్తుండడంతో ఇసుక పోస్తే రాలనంత జనం ఎక్కడ చూసినా మాంసపు వ్యర్ధపదార్థాలు,దుమ్ము ధూళితో సతమత మవుతున్న భక్తులు,సరిగా ఊపిరి కూడా పీల్చుకోలేని వాతావరణ కలుషిత నీరు, అపరి శుభ్రమైన ప్రదేశాల్లో వంట వార్పు చేసి తినేస్తున్నభక్తులకు ,అకస్మాత్తుగా, కడుపునొప్పి, విరేచనాలు, వాంతులు ,కళ్ళు తిరిగిపడిపోవడం, మూర్ఛ, జ్వరం దగ్గు, మొదలగు బాధితుల పక్షాన మేమున్నాం అని భరోసానిచ్చి ఆపద్బాంధవులు గా నిలుస్తూ అత్యవసర సేవలు అందిస్తున్న అంబులెన్స్ సేవకులు, ఆదుకునే ఉపకారులు. ఎన్నోరకాల ప్రమాదాలు,రోడ్డు ప్రమాదాలు, సమ్మక్క,సారక్క గద్దెల వద్ద క్యూ లైన్ లో నిలుచుని సొమ్మసిల్లి పడిపోయిన బాధితులకు తక్షణమే అత్యవసర చికిత్స అందించి అధికారుల అభినందనలు అందుకుంటున్నారు.శ నివారం రోజున సమ్మక్క ప్రధాన ద్వారం వద్ద విధుల్లో ఉన్న ఓ పోలీసు అధికారికి మూర్ఛ వచ్చి అక్కడే కుప్ప కూలిపోయిన విషయాన్ని కమాండ్ కంట్రోల్ పోలీస్ శాఖ వారి నుండి తెలుసుకున్న 108 సిబ్బంది తక్షణమే స్పందించి ఊపిరి పోశారు, ప్రాణాదతల గా నిలిచి వందల మంది అధికారులు ప్రశంశలు పొందారు. ఈ మహాజాతరకు అదనంగా మరో 24 అత్యవసర అంబులెన్స్ వాహనాలతో పాటు బైక్ అంబులెన్స్ సేవలు కూడా అతి చేరువలో అందిస్తాయని రాష్ట్ర అత్యవసర అంబులెన్స్ సంస్థ అధికారులు తెలిపారు.

# సీఎం కప్ క్రీడ పోటీల కాగడాల ర్యాలీ

తెలంగాణ దినపత్రిక జనవరి 17. బోధన్ మండలం.

బోధన్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం మండల పరిషత్. ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడ పోటీలన కాగడాల ర్యాలీ నిర్వహించడం జరిగింది. క్రీడాకారులు ఉపాధ్యాయులు విద్యార్థులు వివిధ గ్రామపంచాయతీ సెక్రటరీలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ బస్టాండ్ వరకు నిర్వహించడం జరిగింది బోధన్ పట్టణ ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి శరీరధారుఢ్యాన్ని పెంచుకోవడానికి ఈ క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు పి డి సంగీతరావు మాట్లాడుతూ క్రీడల వల్ల జ్ఞాపకశక్తి పట్టుదల ఏకగ్రత గురువు పట్ల గౌరవ మర్యాదలు ఇవ్వడం నేర్చుకోవడం జరుగుతుందన్నారు విద్యా మండలాధికారి నాగయ్య గారి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం నుంచి ఈ కాగడాల ర్యాలీ నిర్వహించారుర్యాలీతో పాటు నేటి నుంచి జనవరి 22 వరకు గ్రామీణ స్థాయిలో వివిధ క్రీడా పోటీలు జరుగుతున్నాయి. జనవరి 28 నుంచి 31 వరకు మండల స్థాయిలో పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలు ఆరోగ్యకరమైన పోటీ ఆత్మ విశ్వాసాన్ని నింపుతూ, యువతలో దృఢత్వం పెంచుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎసిపి శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి నాగయ్య, బోధన్ పట్టణం ఎస్ హెచ్ ఓ వెంకట్ నారాయణలు పాల్గొని, క్రీడాకారులను



ప్రోత్సహించారు. గ్రామీణ స్థాయిలో క్రీడలు పెంపొందించడం ద్వారా యువత భవిష్యత్తును మెరుగుపరచుకోవచ్చని అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ శ్రీనివాస్ పట్టణ సిఐ వెంకట్ నారాయణ విద్యాశాఖ అధికారి నాగయ్య విద్యాశాఖ కార్యాల అధికారులు వివిధ గ్రామాల సెక్రటరీలు విద్యార్థులు పాల్గొన్నారు ఈ ర్యాలీలో క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, మండల పరిషత్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణవాసులు కూడా ఈ కార్యక్రమానికి మంచి స్వాగతం పలికారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ రైల్వే గేట్ వద్ద నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు సాగింది. రంగంలోకి దిగిన క్రీడాకారులు ఉల్లాసంగా పతాకలు ఊపుతూ, నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఈ ర్యాలీ ద్వారా గ్రామీణ యువతను క్రీడల వైపు ఆకర్షించాలనే లక్ష్యంతో నిర్వహించారు.

# కొలనూరు సమ్మక్క జాతర వాల్ పోస్టర్లు ఆవిష్కరణ




**-పాల్గొన్న ఎమ్మెల్యే విజయ రమణారావు**

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 17 ( తెలంగాణ పత్రిక )

ఓదెల మండలం,కొలనూరు గ్రామ గుట్టలో వెలసిన సమ్మక్క సారలమ్మ జాతర పురాతనమైన ,కొలనూరు గ్రామ సమ్మక్క జాతర వాల్ పోస్టర్లను ఎలిగేడు మండలం శివపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో కమిటీ సభ్యులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ. ఈ జాతరకు గతంలో ఎన్నడు లేని విధంగా రూపాయలు 95 లక్షలతో తారు రోడ్డు నిర్మాణాన్ని 20 రోజు లాలో నిర్మించినట్లు తెలిపారు. ఇక్కడ జాతరకు మహారాష్ట్రతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి అధికంగా భక్తులు రానుండడంతో జాతరలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించే విధంగా అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# రజాకార్లకు ఎదురు నిలిచి భూస్వాముల మెడలు వంచి పేదలకు భూములు పంచింది ఎర్రజెండానే

**-రజాకార్లను తరిమి కొట్టింది ఎర్రజెండానే..**
**-18 రేపు ఖమ్మంలో జరిగే ఎర్రజెండా మహాజాతరకు తరలిపోదాం..**
**-ఏఐటీయూసీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కదారి సునీల్ పిలుపు.**

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 17 ( తెలంగాణ పత్రిక )

కూడు గూడు గుడ్డ పేద ప్రజల విముక్తి దోపిడీ పీడన లేని సమ సమాజం కోసం ఎన్నో త్యాగాలు ఎందరిందరో మహానుభావుల బలిదానాలు పేద ఆట్టడుగు ప్రజల కోసం పాలకవర్గాలపై తిరుగుబాటు జెండా ఎగిరేసి నేనున్నా మీకు అండ అని అభయమిచ్చేదే ఎర్రజెండా వందేళ్ళు పూర్తయిన సందర్భంగా ఖమ్మంలో రేపు 18న జరగబోయే ఎర్రజెండాల మహా జాతరకు పెద్దపల్లి జిల్లాలో ఉన్న సింగరేణి ఎన్టిపిసి సంఘటిత అసంఘటిత కార్మిక ఉద్యోగ వర్గాలందరూ సబ్బండ శ్రామిక జనం ఖమ్మంలో జరిగే ఎర్రజెండాల జాతరకు తరలి రావాలని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి సునీల్ ఉద్యోగ కార్మిక వర్గాలకు పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా 43 దేశాల కమ్యూనిస్టు ప్రతినిధులు హాజరవుతున్న ఈ ఎర్రజెండా జాతరకు మనం కూడా హాజరు కావాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు



# బోరుబావి మంజూరుకు కొలన్ హన్మంత్ రెడ్డికి వినతి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 17:

శ్రీరామ్ నగర్ పరిధిలోని రోడామెస్త్రి నగర్--బి లో ఉన్న చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ప్రాంగణంలో బోరుబావి మంజూరు చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని చర్చి ప్రతినిధులు కోరారు. చర్చ్ ఆఫ్ క్రైస్ట్‌లో క్రమం తప్పకుండా ఆరాధన సేవలు, ప్రార్థన సమావేశాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం చర్చి ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో తీవ్రమైన నీటి కొరత నెలకొనిందని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో నీటి సమస్య తీవ్రంగా ఉండటంతో చర్చి సభ్యులు, సందర్శకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. బోరుబావి ఏర్పాటు చేయడం ద్వారా చర్చి యొక్క ప్రాథమిక నీటి అవసరాలు తీరడమే కాకుండా, పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న దాదాపు 600 మందికి పైగా ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. వినతిని సానుకూలంగా స్వీకరించిన కొలన్ హన్మంత్ రెడ్డి సంబంధిత అధికారులతో చర్చించి బోరుబావి మంజూరు కోసం అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండీ. లాయక్, అజయ్, బి.ప్రేమ్ దాస్, ఎం.నూకరాజు, ఎం.సుకుమార్, ఆర్.శంకర్, ఆర్.శివరాజ్, మల్లికార్జున, సాల్మన్, ఏసు, దేవదాస్, మరియాల మహేష్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా కొడకండ్ల అభివృద్ధి చేసుకుందాం

**-ఏ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ .**



తెలంగాణ పత్రిక (జనవరి 17)

కొడకండ్ల: మండలకేంద్రంలోని పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసుకుని కొడకండ్లను అభివృద్ధి చేసుకుందామని సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగిన పాలక వర్గ సమావేశం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే వేసవి దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో తాగునీటి సరఫరా, పైపులైన్ , మోటార్ల మరమత్తులు, డ్రైనేజీ, వీధి దీపాలు, స్పెషల్ డ్రైవ్ ద్వారా చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో రానున్న మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందామని బస్టాండ్ మరమత్తులు , పలు ఇతర అభివృద్ధి పనులను ప్రాధాన్యత పరంగా పూర్తి చేయాలని అన్నారు. అందువల్ల అందరి సహకారం కావాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో ఉపసర్పంచ్ ఎండీ షన్ను, పంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్ నాయక్, వార్డ్ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాలూరు క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 5

తెలంగాణ దినపత్రిక జనవరి 17 సాలూరు మండలం



సాలూరు మండలంలో శు క్రవారం సీజన్ 5 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ పోటీలో మొత్తం 38 టీంలు పాల్గొనగా చివరిగా తలబడిన ఛత్రపతి జై భీమ్ టీం లో మద్ద ఆట రసాత్రంగా జరిగి చివరకు చత్రపతి టీం విజయం సాధించింది గత ఐదు సంవత్సరాల నుంచి సాలుర గ్రామంలో మాజీ సొసైటీ చైర్మన్ అల్లే జనార్దన్ గారి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ చత్రపతి టీం చాలా గట్టిగా పోటీనిస్తూ గెలిచిందని దీన్ని స్ఫూర్తిగా యువతఆటలు క్రీడలపై దృష్టి సాధించాలన్నారు క్రికెట్ టోర్నమెంట్లో మొదటి మనీ ప్రైస్ 33 వేల 33 రూపాయలు, రన్నర్ గా నిలిచిన జై భీమ్ టీంకు 22,22 రూపాయలు రూపాయలు ఇవ్వడంతో పాటు బహుమతులు ఇవ్వడం జరిగింది. రూరల్ సీఐ విజయబాబు రూరల్ ఎస్సై మచ్చెందర్ వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## ఇండియన్ ఐకాన్ పురస్కారానికి బొంగు మల్లేశం ఎన్నిక

**-25న వరంగల్ లో ఇండియన్ ఐకాన్ పురస్కారం అందజేత**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 17



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన యువరైతు మహానంది అవార్డు గ్రహీత, బొంగు మల్లేశం యాదవ్ ఇండియన్ ఐకాన్ పురస్కారానికి ఎంపికయ్యారు స్వామి వివేకానంద నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా వరంగల్ లో ఈ నెల 25న ఇండియన్ ఐకాన్ పురస్కారం తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ అఫ్ రికార్డ్స్ వారు ప్రధానం చేయనున్నారు. గత కొంతకాలంగా సేంద్రియ వ్యవసాయ రంగంలో అధునాతన పద్ధతులతో దాదాపు 20 రకాల కూరగాయల సాగు చేస్తూ రాణిస్తున్నందుకు వారి సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశామని సంస్థ నిర్వాహకులు తెలిపారు.ఈ అవార్డు కు ఎంపిక కావడం పై మిత్రులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## నిజాంసాగర్‌లో సీఎం కప్ సందర్భంగా కాగడ ర్యాలీ





జుక్కల్ నియోజకవర్గం/తెలంగాణ పత్రిక జనవరి 17

శనివారం నిజాంసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సీఎం కప్ కార్యక్రమంలో భాగంగా కాగడ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఉత్సాహంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్, బంజపల్లి గ్రామ సర్పంచ్ ఏలే సుగుణమ్మ, నిజాంసాగర్ మండలం ఎంపీడీవో శివకృష్ణ, ఎంఆర్వో భుజంగరావు, అలాగే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు హాజరై కాగడ ర్యాలీని విజయవంతం చేశారు.ఐ

# క్రికెట్ వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేత

**-సర్పంచ్ చెన్నూరి రామిరెడ్డి.**

పోతంగల్ తెలంగాణ పత్రిక జనవరి 17.




పోతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామంలో యువ సైన్యం ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రికెట్ వాలీబాల్ టోర్నమెంట్ క్రీడలను నిర్వహించారు. గత నాలుగు రోజులుగా క్రీడాకారులు ఓరహోరీగా క్రికెట్ వాలీబాల్ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచారు. గ్రామీణ యువతలోని క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన క్రికెట్ వాలీబాల్ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామాల్లోని యువతకు ఆనందాన్ని కలిగించారు. ప్రథమ స్థానానికి చేరిన క్రీడాకారులకు బహుమతులను సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఉపాధ్యక్షుల చేతుల మీదుగా నగదు తో పాటు ఫైనల్ కప్ ను అందజేశారు .ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ..... యువతలో క్రమశిక్షణ ఐక్యతను పెంపొందించడానికి మానసిక ఉల్లాసానికి శారీరకంగా ఉండటానికి క్రీడలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నూరి రాం రెడ్డి ఉప సర్పంచ్ దశరథ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రతాప్, గ్రామ పెద్దలు సంధి వెంకట్ రెడ్డి, ఓలే లింగప్ప, సొండే లింగప్ప,పాశం బాలకృష్ణ, బండారి నరేష్,క్రీడాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భీమారం లో సీఎం కప్ టార్చ్ ర్యాలీ

భీమారం తెలంగాణ పత్రిక జనవరి 17




సీఎం కప్ స్పోర్ట్స్ మీట్ 202526 లో భాగంగా భీమారం మండలంలో టార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ చెక్కపల్లి స్వాతి సంజీవ్, మండల విద్యాధికారి యాళ్ల మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ పూనెమ్ నీరజ, హెడ్‌మాస్టర్ జవ్వాజి అశోక్, వ్యాయామ ఉపాధ్యాయులు పెసరి తిరుమలేశ్, కండ్లపల్లి కిషోర్, ముత్యాల ప్రశాంత్లతో కలిసి ప్రారంభించారు.పాఠశాల ఉపాధ్యాయులు సాదుల ప్రసాద్, నరుకుల శ్రీధర్, నజీమా సాహెబా, ఎం.డి. అఫ్సర్, కొప్పుల నరేందర్, కొక్కుల జయశ్రీ, నాగమల్ల రమేష్, మిన్నేని నీలిమ, చెరుకు సంధ్యారాణి, ఎస్టేరు రాణీ, పుష్పలత, విద్యార్థులు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూరు పారిశ్రామిక సెగ: హేమాహేమీలు తలచుకుంటే అసాధ్యమా?

భిక్కనూరు,జనవరి 17 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



భిక్కనూరు మండలంలో కాలుష్యకారక రసాయన పరిశ్రమల ఏర్పాటు అంశం ప్రస్తుతం రాజకీయ దుమారాన్ని రేపుతోంది.ఒకవైపు పర్యావరణ ముప్పు పొంచి ఉందంటు 18 గ్రామాలకు పైగా ప్రజలు రోడ్డెక్కి నిరసన తెలుపుతుంటే, మరోవైపు నియోజకవర్గంలో గెలిచిన,ఓడిన హేమాహేమీలైన నాయకుల మౌనం పైన చర్చ జరుగుతోంది. “రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయి ఉన్న నాయకులు ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుంటే, ప్రజల ప్రాణాలకు ముప్పు తెచ్చే పరిశ్రమలను ఆపడం ఎంత సేపు?“ అన్నది ఇప్పుడు సామాన్య ప్రజల ప్రశ్న. రాష్ట్ర రాజకీయాలలో అత్యంత పేరు గాంచిన నాయకులు ఉన్న జిల్లాలో ఒక పరిశ్రమ అనుమతి ఆపాలంటే సాధ్యం కాదా.. అనేది సామాన్యుడి మదిని తొలుస్తున్న ప్రశ్న.దేశ రాజకీయాలలో జిల్లా పేరుని మారుమ్రోగించిన నాయకులు ఉన్నా రోడ్డులెక్కి పోరాటం చేసే పరిస్థితి వచ్చింది అంటే ఎక్కడ పొరపాటు జరిగింది అనేది తెలియక సతమత అవ్వాల్సిన పరిస్థితి. ఇక్కడ ప్రజలు, రైతులు, యువకులు పడుతున్న ఎం,ఎస్,ఎన్ కంపెనీతో ఇప్పటికే నానా అవస్థలు పడుతున్న మండల ప్రజలు, ప్రజల కోసం నాయకులు ఆలోచన చేయాల్సిన అవసరం చాలా అవసరం ప్రజలు దీనిపై ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న మౌనంగా ఉన్న నాయకుల తీరు ప్రజలు ఆలోచన చేస్తున్నారు, ఇప్పటికైనా ప్రజల పక్షాన నిలబడి వారి ఆలోచనలు తెలపాల్సిందిగా మండల ప్రజలు,రైతులు, ముఖ్యంగా యువకులు కోరుతున్నారు,

**-రాజకీయ దిగ్గజాల ఇలాకాలో ఇదెక్కడి ఘోష?**

కామారెడ్డి నియోజకవర్గం అంటే సామాన్యమైనది కాదు. ఇక్కడ ముగ్గురు కీలక నేతల ప్రస్థానం, జిల్లా దాటి దేశ స్థాయి వరకు పేరుంది,పేరు గాంచిన నాయకులకు కామారెడ్డి పెట్టింది పేరు. ఇక్కడి నాయకులు ఒక్కొక్కరు ఒక్కో విధమైన రాజకీయ ప్రస్థానం కలిగిన ముఖ్య నాయకులు. ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనేది కాకుండా తమదైనా శైలిలో రాజకీయాలలో ముద్ర వేసుకున్నారు. ఒక్కొక్కరి రాజకీయ ప్రస్థానం ఒక్కో మైలురాయి అని చెప్పుకోవచ్చు. అందులో ఒకరైన

**-మహమ్మద్ షబ్బీర్ అలీ (కాంగ్రెస్) :-**

సుదీర్ఘ రాజకీయ అనుభవం, మాజీ మంత్రి, ప్రస్తుతం ప్రభుత్వ సలహాదారుడు గా కొనసాగుతున్నారు. రాహుల్ గాంధీ వంటి అగ్రనేతలతో నేరుగా చర్చించగల సాన్నిహిత్యం ఆయన సొంతం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తరుణంలో, షబ్బీర్ అలీ తలచుకుంటే ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం పెద్ద కష్టం కాదని మండల ప్రజలు, రైతులు,యువకులు ఆశిస్తున్నారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014, 2018లో కామారెడ్డి నుంచి, 2023లో నిజామాబాద్ అర్బన్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు కానీ ప్రస్తుతం ప్రభుత్వం లో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తున్నారు. 2024 జనవరి 20న తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ శాఖల ప్రధాన సలహాదారుగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనను నియమించింది. కాంగ్రెస్ లోనూ మైనారిటీ దిగ్గజ నేతగా, స్టార్ క్యాంపెయినర్‌గా కొనసాగుతున్నారు.ఇప్పటికి జిల్లా అభివృద్ధి లో నిర్ణయాతమాత్మక అంశాలలో ఈ నాయకుడి పాత్ర ఎంతో ఉంటుంది.

**-కాటిపల్లి వెంకటరమణ రెడ్డి (బీజేపీ):**

గత అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డిని, మాజీ సీఎం కేసీఆర్‌ను ఒకేసారి ఓడించి దేశం దృష్టిని ఆకర్షించిన నాయకుడు. ‘రాజకీయ జెయింట్ కిల్లర్‘గా పేరు తెచ్చుకున్న ఆయన, గతంలో కామారెడ్డి మాస్టర్ ప్లాన్ ఉద్యమంలో రైతులకు అండగా నిలిచి విజయం సాధించారు. ప్రజాదరణ ఉన్న నాయకుడిగా ఆయన కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఈ పరిశ్రమలకు అడ్డుకట్ట వేయగలరని ఓటర్ల నమ్మకం పెట్టుకున్నారు. 2018లో కామారెడ్డి నుంచి బీజేపీ అభ్యర్థిగా మూడో స్థానంతో సరిపెట్టుకున్న మొక్కవోణీ దీక్షతో ప్రజల మన్ననలు పొంది 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరినీ ఓడించి 6,741 ఓట్ల మెజారిటీతో గెలిచి ఎమ్మెల్యేగా విజయ దుందిబి మోగించి అసెంబ్లీలోకి అడుగు పెట్టారు. తాజాగా కార్యకలాపాలలో భాగంగా 2024 లో జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. అసెంబ్లీలో పంచాయతీ రాజ్ చట్ట సవరణలు, ఉద్యోగుల డిమాండ్లపై వేదికలు పెట్టి ప్రతిపక్షంగా బలమైన విమర్శలు చేస్తున్నారు. ప్రజా వాణి వినిపిస్తుంది నియోజకవర్గ సమస్యలను రాష్ట్ర స్థాయిలో తీసుకెళు న్నారు. అసెంబ్లీ లో ప్రజా గొంతుకగా మారుతున్నారు. ఇలాంటి నాయకుడు కలిస్తే భిక్కనూర్ మండల ప్రజల, రైతుల, యువకుల ప్రాణాలు నిలబడతాయి. ప్రజల పక్షాన నిలబడిన నాయకుడిగా శాశ్వతంగా నిలిచిపోతారు.

**-గంప గోవర్ధన్ (బీఆర్ఎస్)**

**నియోజకవర్గ శాసనసభ్యులుగా సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకులు..**

ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా పనిచేసిన అనుభవం ఆయనది. 2009లో మళ్లీ టీడీపీ నుంచి షబ్బీర్ అలిని ఓడించి గెలిచారు.తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా 2011లో టీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే ఎన్నో విజయాలు 2012 ఉప ఎన్నికలు, 2014, 2018 లో కామారెడ్డి నుంచి బీఆర్ఎస్ తరఫున గెలిచారు. 2014, 2019లో ప్రభుత్వ విప్‌గా పనిచేశారు. సుధీర్ఘ రాజకీయ అనుభవం జిల్లా మీద మంచి పట్టు ఉన్న నాయకుడు. 2023 ఎన్నికల్లో కామారెడ్డి స్థానం కోసం కేసీఆర్‌కు సూచించినప్పటికీ ఓడిపోయి మాజీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. భిక్కనూరు మండలానికి చెందిన స్థానిక నేతగా ఆయనకు క్షేత్రస్థాయిలో పట్టుంది. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులకు అత్యంత సన్నిహితుడిగా పేరొందిన గంప, ప్రతిపక్షంలో ఉన్నా తనకున్న రాజకీయ పలుకుబడితో ఈ ఉద్యమానికి వెన్నుముకగా నిలవాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు,రైతులు యువకులు స్థానికులు కోరుతున్నారు. నేతల చిత్తశుద్ధిపైనే అనుమానాలు వస్తున్న తరుణంలో “ఇంతమంది హేమాహేమీలు ఉన్నా భిక్కనూరు రైతుల బాధలు తీరవా?“ అన్న ఆవేదన ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది. పర్యావరణాన్ని దెబ్బతీసే రసాయన పరిశ్రమలు వస్తుంటే, ఈ నాయకులు రాజకీయ వైరుధ్యాలను పక్కన పెట్టి ఐక్యంగా పోరాడితే ఒక్క రోజులో సమస్య పరిష్కారం అవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జనవరి 07 జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో వ్యతిరేకత వచ్చిన భిక్కనూరు లో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో 18 గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో ఈ పరిశ్రమను వ్యతిరేకించారు. కాలుష్య రహిత పరిశ్రమలు వస్తే ఆహ్వానిస్తామని, కానీ భూగర్భ జలాలు విషతుల్యం అయ్యే రసాయన కంపెనీలు వద్దని ప్రజలు తెగేసి చెబుతున్నారు. రాజకీయ బలం, ప్రజాదరణ ఉన్న ముగ్గురు ముఖ్య నేతలు తమ ప్రభావం చూపితే భిక్కనూరు గడ్డపై కాలుష్య కోరలు వ్యాపించకుండా ఆపడం పెద్దపని కాదు. ఇప్పటికైనా ఈ నాయకులు ప్రజల పక్షాన నిలబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దగ్గర తమ పట్టును ప్రదర్శిస్తారో లేదో వేచి చూడాలి.

# వాహనదారుల పాలిట యమపాశంగా మారిన కల్వర్టు

**-ఆర్ అండ్ బి. అధికారులు, ఉన్నతాధికారులు సమీక్షలకు స్వస్తి పలికిన వైనం**

**-మొద్దు నిద్రవస్తలో కూరుకుపోయిన ఆర్ అండ్ బి. అధికారులు, ఉన్నతాధికారులు**

**-తీవ్ర ఇబ్బందులకు గురౌతున్న వాహనదారులు**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం నుండి కేసముద్రం మండలాలకు మార్గమధ్యలోని నాయకపల్లి, తీగలవేణి గ్రామాల మధ్యన గల కల్వర్టు, వర్షాకాలంలో ఎడతెరుపు లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా పూర్తిగా పాడైంది. ఈ కల్వర్టు వాహనదారుల పాలిట ప్రాణసంకటముగా గల యమపాశంగా, అతి ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో, ఈ రహదారిపై రవాణా సౌకర్యానికి అనేకమైన ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ రహదారిపై ప్రతిరోజు పయనించే వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఒక ఒకానొక దశలో ఈ కల్వర్టు ప్రాంతంలో యాక్సిడెంట్ల అంచుల చివరిదాకా పోయిన సంఘటనలు కోకొల్లలు కలవు. అదృష్టవశాత్తు ఈ ప్రాంతంలో ఎవరికి ప్రాణహానీలు జరగకపోవడం గమణహర్వం. ఈ కల్వర్టుపై రహదారి పూర్తిగా పాడై దాదాపుగా ఐదు, ఆరు నెలలు కావస్తున్న కల్వర్టును పునరుద్ధరించాలనే కనీస ఉద్యోగ బాధ్యతలను విస్మరించి మొద్దు నిద్రావస్తాలో కూరుకుపోయిన ఆర్ అండ్ బి, అధికారులు. అధికారులపై పర్యవేక్షణలు చేసే ఉన్నతాధికారుల సైతం పర్యవేక్షణలకు ఎగనామం పెట్టినట్లుగా కంటికి కొట్టొచ్చినట్లుగా అద్దం పడుతుందని, లేకుంటే ఈ కల్వర్టు పనిని ఎప్పుడో పూర్తి చేయించేవారని వాహనదారులు తమ ఆవేదనను వ్యక్త పరుస్తున్నారు. అభివృద్ధి పదంలో దూసుకుపోతున్నామని చెబుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యంత్రాంగం కూడా, ఈ ప్రభుత్వ ఉన్నతాధికారులపైన పర్యవేక్షణలకు స్వస్తి పలికి, మొద్దునిద్రావస్తలో ఆర్ అండ్ బి. ఉన్నతాధికారుల యంత్రాంగం మొత్తం కూరుకుపోయినట్లుగా వ్యవహారశైలి కళ్లకు కట్టినట్లుగా కనబడుతుందని, విద్యావేత్తలు, మేధావులు, రాజకీయ విశ్లేషకులు అనేకనేకమైన విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా మొద్దు నిద్రను వీడి, సత్వరమే పాడైన ఈ కల్వర్టు పనికి ఆర్ అండ్ బి. అధికారులను అప్రమత్తం చేసి, త్వరితగతిన కల్వర్టు పనిని పూర్తి చేసే విధంగా ఆర్ అండ్ బి. ప్రభుత్వ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని, తద్వారా రవాణాను మెరుగుపరిచే విధంగా, వాహనదారుల తీవ్ర ఇబ్బందులను తొలగించే దిశగా వేగవంతంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కారు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

చిలుకూరు జనవరి 17: ( తెలంగాణ పత్రిక )



సూర్యాపేట జిల్లా అర్వపల్లి వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది, ఈ కారు ప్రమాదంలో మృతి చెందిన తుంగతుర్తి కేజీబీవీ ఎస్ఓ కల్పన, రావులపల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు గీత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) రాష్ట్ర మాజీ అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే తీవ్రంగా గాయపడిన ఉపాధ్యాయులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. సంక్రాంతి సెలవుల అనంతరం పాఠశాలల పునః ప్రారంభం కొరకు విధి నిర్వహణలో మృతి చెందిన, తీవ్రంగా గాయపడిన ఉపాధ్యాయుల కుటుంబాలకు ఆయన సానుభూతి తెలిపారు. మృతి చెందిన ఉపాధ్యాయులకు ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు ఇచ్చిన ఈ హెచ్ ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు) వైద్యము అందక నిరుపయోగంగా మారి, అనేకమంది ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగ, ఉపాధ్యాయులకు కార్పొరేట్ వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

# కొత్తగూడెం, అశ్వరావుపేట, ఇల్లందు మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

**-లాటరీ పద్ధతిలో పారదర్శకంగా ప్రక్రియ పూర్తి**
**జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం: 17 జనవరి( తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, అశ్వరావుపేట మున్సిపాలిటీ, ఇల్లందు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ శనివారం ఖరారు చేశారు. జిల్లా ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా లాటరీ విధానంలో ఈ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పూర్తి పారదర్శకతతో రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారుల సమక్షంలో రిజర్వేషన్ ప్రక్రియను నిర్వహించామని తెలిపారు. 2011 జనాభా గణాంకాలు, బీసీ డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు స్పష్టం చేశారు.

**కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మొత్తం 60 వార్డులు ఉండగా,**

ఎస్టీ 11, ఎస్సీ 12, బీసీ 7, సాధారణ మహిళలు 16, అన్‌రిజర్వ్ 14 వార్డులు ఖరారయ్యాయి.

ఎస్టీ వార్డులు: 20, 34, 9, 33, 23, 19, 3, 48, 31, 52, 32




మహిళలు: 34, 52, 31, 23, 9
జనరల్: 20, 33, 19, 3, 48, 32
ఎస్సీ వార్డులు: 18, 47, 24, 13, 26, 17, 43, 15, 12, 27, 35, 28
మహిళలు: 18, 13, 27, 15, 12, 35
జనరల్: 47, 24, 26, 17, 43, 28
బీసీ వార్డులు: 46, 59, 21, 60, 30, 55, 53
మహిళలు: 46, 60, 21
జనరల్: 59, 30, 55, 53
సాధారణ మహిళలు: 1, 2, 4, 5, 7, 8, 10, 11, 16, 22, 36, 37, 41, 54, 56, 57
అన్‌రిజర్వ్: 6, 14, 25, 29, 38, 39, 40, 42, 44, 45, 49, 50, 58

**అశ్వరావుపేట మున్సిపాలిటీ**
**మొత్తం 22 వార్డులు ఉన్నాయి.**

ఎస్టీ: 3 (12, 14, 9) మహిళ: 12, జనరల్: 14, 9
ఎస్సీ: 4 (2, 21, 7, 22) మహిళలు: 2, 21, జనరల్: 7, 22
బీసీ: 4 (1, 3, 4, 5) మహిళలు: 4, 5, జనరల్: 1, 3
సాధారణ మహిళలు: 6 (6, 8, 15, 16, 17, 20)
అన్‌రిజర్వ్: 5 (10, 11, 13, 18, 19)

**ఇల్లందు మున్సిపాలిటీ**
**మొత్తం 24 వార్డులు ఉన్నాయి.**

ఎస్టీ: 2 (3, 11) మహిళ: 11, జనరల్: 3
ఎస్సీ: 4 (12, 14, 21, 24) మహిళలు: 12, 24, జనరల్: 14, 21
బీసీ: 6 (2, 9, 10, 13, 15, 17) మహిళలు: 2, 9, 15, జనరల్: 10, 13, 17
సాధారణ మహిళలు: 6 (4, 5, 6, 16, 18, 19)
అన్‌రిజర్వ్: 6 (1, 7, 8, 20, 22, 23)

లాటరీ ద్వారా ఖరారైన రిజర్వేషన్ల పూర్తి వివరాలను ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు నివేదించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సంబంధిత మున్సిపల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ అందజేత

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 17

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ మండల నాయకులతో కలసి శనివారం రోజున ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ 625 కోట్లు ఖర్చు చేసి 2.0 ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా దేశంలో 25 లక్షల మంది ఆడపడుచుల కళ్ళలో వెలుగులు నింపడానికి ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టడంతోపాటు గతంలో 10.58 కోట్ల మంది




అర్హులైన మహిళలకు ఉచిత న్యూ+ గ్యాస్ పంపిణీ చేయడం పాటు వారికి 300 రూపాయలు సబ్సిడీని అందిస్తున్నటువంటి భారత ప్రధాని విశ్వ గురువు నరేంద్ర మోడీ కి గంభీరావుపేట మండల శాఖ పక్షాన ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మహిళలు మాట్లాడుతూ నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ ఆడెపు రవీందర్ సర్పంచులు బండ సుకన్య దేవయ్య పొన్నాల మహేష్ ఉపసర్పంచ్ నవీన్ కుమార్ నాయకులు దేవేందర్ యాదవ్ దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ పత్తి స్వామి రాజు నర్సింలు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ కృష్ణ కాంత్ రాజు మహేష్ దుర్గేష్ దేవేందర్ యాదవ్ నర్సింలు బాలయ్య రాజిరెడ్డి దేవరాజు రాకేష్ నారాయణ ఎల్లం రవీందర్ శ్రీనివాస్ చారి చంద్రం యాదవ్ రాజు రవీందర్ నాయక్ నవీన్ రాజు నాయకులు పాల్గొన్నారు.

# భీమారం మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ముంబై బీ ఎం సీ గెలుపు సంబరాలు

భీమారం తెలంగాణ పత్రిక జనవరి 17

భారతీయ జనతా పార్టీ భీమారం మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ ముంబై బీఎంసీ ఎన్నికల్లో సాధించిన చారిత్రక విజయాన్ని జరుపుకుని గెలుపు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి, మిఠాయి పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ, ఈ భారీ విజయాన్ని అందించిన ముంబై బి యం సీ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో



తెలంగాణలో కూడా బీజేపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగం శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్, సర్పంచ్‌లు దుంపల మనోజ్ రెడ్డి, ఎనుగుల లచ్చయ్య, కోటగిరి లింగం, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నడి జలపతిరెడ్డి, ఉపసర్పంచ్ జంగ మధు, సీనియర్ నాయకులు దూరిశెట్టి సత్యనారాయణ, రెబ్బాస్ మల్లయ్య, బొర్రాగల్ల సంతోష్, జలపతి రెడ్డి, బద్దం రాఘవ రెడ్డి, అరె భూమయ్య, పల్లి నర్సయ్య, నవీన్, రమేష్, మండల ఐటి సెల్ కన్వీనర్ భూమల్ల ధనుష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు రిజర్వేషన్‌లు ఖరారు

**-కలెక్టర్ బి. సత్యప్రసాద్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 17:

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ ల కార్యక్రమం నిర్వహించారు. దీని ప్రకారం కౌన్సిలర్ పదవులకు రిజర్వేషన్లు ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ కేటగిరీల వారిగా ఖరారు చేశారు. తదనంతరం మహిళలకు కేటాయించిన రిజర్వేషన్లను డ్రా పద్ధతి ద్వారా ఖరారు చేశారు. ఈ కార్యక్రమానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు,సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.



సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా మున్సిపాలిటీల రిజర్వేషన్ లు ఖరారు చేశామని, మహిళా రిజర్వేషన్ లు డ్రా పద్ధతి ద్వారా ఖరారు చేశామని తెలిపారు. ఈ రిజర్వేషన్ ల కార్యక్రమం పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం సజావుగా సాగేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు. రిజర్వేషన్ ల వివరాలను అధికారికంగా నమోదు చేసి, ప్రజలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, మున్సిపల్ కమిషనర్ లు, ప్రత్యేక అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి సీపీఐ బహిరంగ సభను విజయవంతం చేయాలి

తెలంగాణ పత్రిక జనవరి 17ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

51వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం

వివరాలు:రేపు జరగనున్న సీపీఐ బహిరంగ సభకు భారీగా ప్రజలను సమీకరించే లక్ష్యంతో ఈరోజు 51వ డివిజన్ పరిధిలో విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని సీపీఐ నాయకులు నిర్వహించారు. ప్రజలను ప్రత్యక్షంగా కలిసి బహిరంగ సభ ఉద్దేశ్యం, ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సభ్యులు జాల నరసింహారావు మాట్లాడుతూ ప్రజల హక్కులు, సమస్యలు, కార్మికులు, రైతులు, పేదల సమస్యలపై గళం విప్పే వేదిక ఈ బహిరంగ సభ అని తెలిపారు. పిల్లలు, పెద్దలు, యువత, మహిళలు అందరూ "మేము సైతం" అంటూ కుటుంబ సమేతంగా బహిరంగ సభకు హాజరై సభను ఘన విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాసమస్యలపై ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, సీపీఐ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా ఈ బహిరంగ సభ కీలకంగా నిలవనుందని అన్నారు. ఈ ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో జాల పుల్లయ్య, కె. అనసూర్య, ఏ. శ్రీను, డి. సాయి క్రిష్ణ, ఎస్. మణి, కె. శరణ్య తదితర



సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజలను సభకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి 51వ డివిజన్ ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ బహిరంగ సభకు హాజరవుతామని హామీ ఇచ్చారు.

# 'ఎస్సైని కలసిన గ్రామస్థులు!




సదాశివనగర్, జనవరి17(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండల ఎస్సై పుష్పరాజును ధర్మారావుపేట్ గ్రామ సర్పంచ్ ఉమర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సన్మానించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు ఉన్నారు.ద

# "యాచారం-గాంధారికి బస్సు సౌకర్యం కల్పించాలి!

**-డిపో మేనేజర్ విన్నతిపత్రం అందజేసిన నాయకులు**



సదాశివనగర్, జనవరి17(తెలంగాణ పత్రిక):

గత రెండు మూడు సంవత్సరాల నుంచి నిలిచిపోయిన యాచారం-గాంధారి బస్సును పునరుద్దించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్యనాయక్ ఆధ్వర్యంలో యాచారం తండ నాయకులు నిజామాబాద్ డిపో మేనేజర్ ను కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజామాబాదు నుండి యాచారం-వజ్జపల్లి తాండ,ఉత్నూర్,బూర్గుల్-గాంధారికి బస్ సౌకర్యం లేక ఇబ్బందులు ప్రజలు ఇబ్బదులు పడుతున్నామని,ప్రభుత్వం ఫ్రీ బస్ పథకం ప్రవేశపెట్టినప్పటి నుండి మాకు బస్ సౌకర్యం లేదని విద్యార్థులు పాఠశాలలకు,కాలేజీలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని ఆటోలు అధిక రేట్లు తీసుకుంటున్నారన్నారని అన్నారు. ప్రజల కష్టాన్ని గమనించి డిపో మేనేజర్ వెంటనే బస్సును పున్నరుద్దరణ చేయాలనీ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ప్రకాష్,ప్రవీణ్,నాయకులు లచ్చిరాంనాయక్,బలిరామ్ నాయక్,మంగ్యనాయక్,రమేష్ నాయక్,అమర్ సింగ్ నాయక్,పరశురాంనాయక్,శివరాంనాయక్,రెడ్డినాయక్,సర్దార్,తదితరులు పాల్గొన్నారు.

# "యువత క్రీడా ప్రతిభకు సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశం"



సదాశివనగర్, జనవరి17(తెలంగాణ పత్రిక):

యువత తమ క్రీడా ప్రతిభ కనబరించడానికి సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశమని సదాశివనగర్ మండల ఎంపీడీఓ సంతోష్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి నంది విగ్రహం వరకు మార్కెట్ కమిటీ చైర్మెన్ సంగ్యనాయక్,సిడిసి చైర్మెన్ ఇర్షద్ తో కలసి సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...గ్రామీణప్రాంతాల నుంచి ప్రతిభావంతులై క్రీడాకారులను వెలికితీయడమే ఈ పోటీల ప్రధానోద్దేశ్యమన్నారు. యువతను క్రీడల్లో భాగస్వాములను చేయడానికి ఈ ర్యాలీను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల యువతను క్రీడల వైపు ఆకర్షించి,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటేలా ప్రోత్సహించడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు,వివిధ గ్రామాల సర్పంచులు,వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# నేడే మునులగుట్టపై జాతరకు







- సిద్ధమైన దత్తాత్రేయుడు
- ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే తెరుచుకునే ఆలయం

**నంగునూరు, జనవరి 16 (తెలంగాణ పత్రిక):**
ప్రతి సంవత్సరం మాఘ అమావాస్య నాడు ఒక్క రోజు మాత్రమే జరిగే జాతరకు పాలమాకులలో గుబ్బడి గుట్ట ముందు మునుల బండపై వెలిసిన దత్తాత్రేయ స్వామి ఆలయం ముస్తాబైంది. నాలుగు గ్రామాల శివారులో ఉన్న ఈ ఆలయాన్ని సంవత్సరానికి ఒక రోజు మాత్రమే తెరిచి అదే రోజు సాయంత్రం మూసివేయడం ఈ ఆలయం ప్రత్యేకత. గుడి ఆవరణలో హరి నామం ఆకారంలో ఉన్న పవిత్ర గుండం, ఎత్తైన కొండ ఇక్కడి ప్రత్యేకత. జిల్లాలో ఉన్న ఏకైక దత్తక్షేత్రం కావడంతో భక్తులు ఇక్కడికి వచ్చి మొక్కులు తీర్చుకోవడం అనవాయితీగా మారింది. అదివారం(ఈ నెల 18వ తేదీన) జరిగే ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ధర్మకర్తలు చీకోటి దత్తయ్య, శ్రీకాంత్ తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

**మునుల తపస్సు.. దత్తాత్రేయ ప్రతిష్ఠ**
సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని పాలమాకుల గ్రామ సరిహద్దులో ఎకరం విస్తీర్ణంతో ఉన్న బండపై వేల సంవత్సరాల కిందట మునులు తపస్సు చేయడంతో ఈ బండను మునుల బండగా పిలుస్తారు. ఈ ప్రాంతంలో తపస్సు చేసిన మునులు ఇక్కడ దత్తాత్రేయ విగ్రహాన్ని ప్రతిష్ఠించి నిత్యం పూజలు చేసేవారని భక్తుల నమ్మకం. కాలక్రమేణా ఆలయం శిథిలావస్థకు చేరడంతో వంద సంవత్సరాల కిందట పాలమాకుల గ్రామానికి చెందిన చీకోటి దత్తయ్య గుప్త ఆలయాన్ని పునరుద్ధరించారు. మౌనంగా మునులు తపస్సు చేసుకునే గుట్టపై మునులు ప్రతిష్టించిన దత్తాత్రేయునికి అప్పటి నుండి ప్రతి యేటా మౌని అమావాస్య(మాఘ అమావాస్య) నాడు జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ప్రతి సంవత్సరం మాఘ అమావాస్య రోజున ఆలయ నిర్మాణకర్తలు ఉదయాన్నే ఆలయాన్ని తెరిచి స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి ముందుగా పూజలు నిర్వహిస్తారు. అనంతరం స్వామి వారికి నైవేద్యం సమర్పించి జాతరను ప్రారంభిస్తారు. చుట్టుపక్కల గ్రామాల తోపాటు సమీప మండలాల నుండి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. చీకటి పడగానే ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయాన్ని మూసివేస్తారు. తిరిగి స్వామి వారిని దర్శించుకోవాలంటే సంవత్సరం వరకు వేచి చూడాల్సిందే.

**ఆలయ ప్రత్యేకతలు**
నాలుగు గ్రామాల సరిహద్దుల్లో ఉన్న దత్తాత్రేయ ఆలయానికి తూర్పు దిశలో పాలమాకుల, ఉత్తరాన రాజగోపాల పేట, దక్షిణ దిశలో వెంకటాపూర్ పడమర దిక్కున ముంద్రాయి గ్రామాలు ఉన్నాయి. ఆలయం పక్కనే బండ రాళ్ళ మధ్యన స్వామి వారి నామం ఆకారంలో ఉన్న విష్ణు, బ్రహ్మ, శివ గుండం పక్కనే లక్ష్మీ సరస్వతి పార్వతి గండంగా పిలిచే కొలను ఉన్నది.
ఆనారోగ్యంతో ఉన్న వారు గుండంలో స్నానం చేసి ఆలయం వద్ద 21 రోజులు నిద్రిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని భక్తుల నమ్మకం. ఆలయం వెనుక భాగంలో రాజగోపాలపేట సరిహద్దులోని ఎత్తైన గుబ్బడి గుట్ట ఉంది. దీనిపైకి ఎక్కి చూస్తే చిన్నకోడూరు మండలంలోని శనిగరం ప్రాజెక్టుతో పాటు ప్రకృతి అందాలతో సుందర దృశ్యాలు కనువిందు చేస్తాయి.

**మహిమాన్విత అష్టలక్ష్మి అమ్మవారు**
కొన్ని సంవత్సరాల కిందట దత్తాత్రేయ ఆలయానికి సమీపంలో ఊశయ్య అనే భక్తుడు అష్టలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని నిర్మించారు. ఇక్కడ పూజలు చేస్తే సకల శుభాలు కలుగుతాయని మహిళల నమ్మకం. ప్రతి సంవత్సరం జాతర జరిగే సమయంలో దత్తాత్రేయుని దర్శనం అనంతరం అష్టలక్ష్మి అమ్మవారిని భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు.

# ఖమ్మంలో జరిగే సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**చిలుకూరు జనవరి 17:( తెలంగాణ పత్రిక )**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాలను తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈనెల 18వ తేదీన లక్షలాది మందితో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం చిలుకూరు మండల కేంద్రంలో ని డి ఎన్ భవన్ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశం విలేకరుల కు తెలిపారు, అనంతరం ఆయన మాట్లాడుతూ, 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకోవడం జరుగుతుంది. భూమికోసం భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, నిరంకుశ నిజాంను గద్దె దించడానికి జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు



వేల మంది ప్రాణ త్యాగాలతో, 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది. తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు మొట్టమొదటిసారిగా పార్లమెంటులో గర్జించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కావాలని నినదించి ప్రత్యేక రాష్ట్రం సాధించడంలో కీలక పాత్ర పోషించిన పోరాటాల పార్టీ సిపిఐ అని కొనియాడారు. ఈ వంద సంవత్సరాల కాలంలో ఎన్నో పోరాటాలు,ఎన్నో త్యాగాలు ఎంతోమంది అమరవీరుల రక్త తరపనతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నది. ఇటువంటి చరిత్ర కలిగినటువంటి సిపిఐ పార్టీ జనవరి 18న ఖమ్మం నగరంలో భారీ ప్రదర్శన, జన సేవాదళ్ కవాతు, డిగ్రీ కళాశాల గ్రౌండ్లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బహిరంగ సభకు దేశ నలుమూలల నుంచి లక్షలాదిమంది సిపిఐ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నటువంటి ఈ బహిరంగ సభకు సూర్యాపేట జిల్లా నుండి నుంచి సిపిఐ కార్యకర్తలు నాయకులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున కార్యకర్తల తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో, సిపిఐ చిలుకూరు మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి షేక్ సాహెబ్ అలీ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, షేక్ జాన్ పాషా, కందుకూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు దశాబ్దాల కాంగ్రెస్ అచంచల యోధుడు -- అక్కిరాజు గణేష్

**తెలంగాణ పత్రిక జనవరి 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో**
పార్టీ కోసం జీవించిన నాయకుడూ పదవులకన్నా సిద్ధాంతాలకే అంకితమైన నిజమైన కాంగ్రెస్ కార్యకర్త ఇల్లెందు : రాజకీయాలు పదవుల కోసం కాదూ అధికారాల కోసం కాదూ త్యాగం కోసం, సిద్ధాంతాల కోసం, ప్రజల కోసం అని నమ్మి, ఆ నమ్మకాన్ని జీవితాంతం ఆచరణలో పెట్టిన అరుదైన కాంగ్రెస్ యోధుడు అక్కిరాజు గణేష్.నాలుగు దశాబ్దాలుగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీనే తన శ్వాసగా, తన కుటుంబంగా భావిస్తూ, పార్టీ బలోపేతమే తన జీవిత లక్ష్యంగా రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తున్న నిబద్ధ నాయకుడు ఆయన. ఇందిరాగాంధీ త్యాగస్ఫూర్తి, కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్య పోరాట చరిత్ర, పేదల పక్షాన నిలిచిన విధానాలే ఆయన రాజకీయ ప్రేరణ. “కాంగ్రెస్ బలపడితేనే దేశం బాగుపడుతుందౌ ప్రజలు బాగుపడతారు” అనే నమ్మకమే ఆయన రాజకీయ జీవన సూత్రం. విద్యార్థి ఉద్యమాల నుంచే మొదలైన పోరాట పంథా 1985లో చీూఖ× ద్వారా రాజకీయ రంగప్రవేశం చేసిన అక్కిరాజు గణేష్, విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ భావజాలాన్ని యువతలో బలంగా నాటారు. కళాశాల ఉద్యమాల నుంచి జిల్లా స్థాయి రాజకీయ పోరాటాల వరకు ముందుండి నడిపిస్తూ, యువతను పార్టీ వైపు తిప్పిన నాయకుడిగా గుర్తింపు పొందారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి వెన్నెముక 1987 ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో సర్దార్ జలగవెంగళరావు గెలుపు కోసం గ్రామగ్రామాన తిరిగి ప్రచారం చేశారు. 1991లో పీవీ రంగయ్య నాయుడు విజయం కోసం రాత్రింబగళ్ళు శ్రమించారు. శ్రీమతి రేణుకా చౌదరి, నాదెండ్ల భాస్కర్ రావు, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పోరిక బలరాం నాయక్ గార్ల విజయాల వెనుక నిలిచిన నిశ్శబ్ద శక్తిగా ఆయన



సేవలు చిరస్థాయిగా నిలిచాయి. ఇల్లెందులో కాంగ్రెస్‌కు అడ్డుగోడ 1989, 1994 అసెంబ్లీ ఎన్నికల్లో బానోత్ సోమ్లా నాయక్ గారి విజయానికి గుండాల, కారేపల్లి మండలాల్లో గ్రామగ్రామాన ప్రచారం నిర్వహించారు. అప్పటి నుంచి ఈనాటివరకు కాంగ్రెస్ అభ్యర్థి ఓటమే తన ఓటమిగా భావించని స్థాయిలో పార్టీ కోసం అంకితమయ్యారు. కష్టకాలాల్లోనూ, ఓటముల్లోనూ, రాజకీయ ఒడిదుడుకుల్లోనూ కాంగ్రెస్ జెండాను వదలని అచంచల నాయకుడు అక్కిరాజు గణేష్. ఐదు సార్లు ఎమ్మెల్యే విజయానికి ప్రత్యక్ష కారకుడు ఇల్లెందు నియోజకవర్గంలో బానోత్ సోమ్లా నాయక్, భూక్య దళ్ సింగ్ నాయక్ గార్ల ఎన్నికల్లో కీలకంగా పనిచేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య ఐదు విజయాల్లో ప్రత్యక్ష పాత్ర పోషించిన కాంగ్రెస్ సైనికుడిగా గుర్తింపు పొందారు. పోలింగ్ రోజు నిర్వహణ నుంచి కార్యకర్తల సమన్వయం వరకు, ప్రతి దశలో ఆయన పని పార్టీకి బలమైన ఆయుధంగా నిలిచింది.పదవిని కాదూ పార్టీని ఎంచుకున్న నాయకుడు 995 మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయమన్నా, వ్యక్తిగత ప్రయోజనాలకన్నా పార్టీ ఐక్యతే ముఖ్యం అని భావించి ఆ అవకాశాన్ని త్యాగం చేశారు. ఇది ఆయన రాజకీయ నైతికతకు అద్దం పడుతుంది. కాలినడకన



పోరాటరౌ సైకిల్‌పై ప్రచారరౌ జైళ్ల వరకూ ఉద్యమాలు సరైన రహదారులు లేని రోజుల్లో కాలినడకన, సైకిల్‌పై గ్రామాలకు వెళ్లి పార్టీ అభివృద్ధి కోసం శ్రమించారు. తెలుగుదేశం ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేసి అరెస్టులు ఎదుర్కొన్నారు. విద్యుత్ ఉద్యమాల్లో నిరాహార దీక్షలు చేపట్టి ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాసేవే అసలు రాజకీయ లక్ష్యం స్వర్గీయ రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి (మాజీ మంత్రి) నాయకత్వంలో, అలాగే ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ గోనెల విజయలక్ష్మి సహకారంతో ఇల్లెందు మండలంలోని అనేక గ్రామాలకు రహదారులు, మంచినీటి పథకాలు, వాటర్ ట్యాంకులు మంజూరు చేయించడంలో కీలకంగా వ్యవహరించారు. నిజమైన కాంగ్రెస్ యోధుడు తండ్రిగారి సింగరేణి ఉద్యమ వారసత్వాన్ని పక్కనపెట్టి, పార్టీనే తన జీవితం, తన కుటుంబంగా భావిస్తూ నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ కోసం జీవించిన నాయకుడు అక్కిరాజు గణేష్. కాలం మారినా రాజకీయాలు మారినా సిద్ధాంతం మారని కాంగ్రెస్ యోధుడు ఆయన.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల ఓదార్పు



**దేవరుప్పుల, జనవరి 17 (తెలంగాణ పత్రిక):**
మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన జీడి ఐలయ్య అనారోగ్యంతో శనివారం కన్నుమూశారు. ఈ సందర్భంగా ఆయన పార్థివ దేహాన్ని గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు, గ్రామ సర్పంచ్ బాషిపాక రాములు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధ్యత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నక్క రేణుక కొమురయ్య, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మాజీ సర్పంచ్ సుడిగెల హనుమంతు, మాజీ ఎంపీటీసీ కవిత దుబ్బాక రత్నాకర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, మండల కోప్షన్ సభ్యులు ఎండి మజార్ పాషా, ఏరువ రైఫిల్ రెడ్డి, సులుగూరి మహేష్, పోతిరెడ్డి అంజిరెడ్డి, ఉడుత రాజకుమార్, వార్డు సభ్యులు బసవ అజయ్, నీలసర్ప ప్రభాకర్, బాష్పాక సతీష్, బాష్పాక ఉప్పలయ్య, పడమటింటి బాల నరసయ్య, శీతాలగట్టయ్య, కాశబోయిన నగేష్, మాసంపల్లి మల్లాజీ, పడకంటి ఆంజనేయులు,ఇల్లెందుల అనిల్, సుడిగెల మహేష్, మునగాల లక్ష్మీనారాయణ, షాడ మొగులయ్య, సులుగురీ రవి, వంగూరి వెంకన్న, పడమటింటి కొమురయ్య, బాష్పాక సోమయ్య, బాషిపాక అంజయ్య, పడమటింటి బిక్షపతి, భాషిపాక నరసయ్య, జెరిపోతుల ప్రభాకర్, బోనగిరి శ్రీను, బాష్పాక అశోక్ తాళ్లపెల్లి కొండయ్య, చింత మహేశ్, దండేపల్లి రాములు, బాషిపాక రాములు, గువ్వల సోమయ్య, బొంగు బిక్షపతి, పడమటింటి పోషయ్య, నల్ల పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తలకు సర్పంచ్ చేతుల మీదుగా యూనిఫాం చీరలు పంపిణీ



**చిలుకూరు జనవరి 17 :( తెలంగాణ పత్రిక )**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన జన ఆరోగ్య సమితి సమావేశ కార్యక్రమంలో, ప్రభుత్వం అందజేసిన యూనిఫామ్ చీరలను డాక్టర్ సుభాష్ గారి చేతుల మీదగా అందించారు, మరియు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ కొల్లు పుల్లమ్మ ఉప సర్పంచ్ నాగయ్య వారికి ఆశ కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సన్మానించారు, అనంతరం వారి చేతుల మీదుగా ఆశ వర్కర్లకు యూనిఫాం పంపిణీ చేశారు అనంతరం సర్పంచ్ కొల్లు పుల్లమ్మ మాట్లాడుతూ, ఆస్పత్రి ఆవరణం ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండాలని, పిచ్చి మొక్కలను తొలగించటం కొరకు గ్రామపంచాయతీ నుండి సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు, వైద్యులు సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, గ్రామపంచాయతీ నుండి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తాము ముందుండి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో, స్టాఫ్ నర్స్ ఇందిరా, ఆశా వర్కర్లు సరిత, పద్మ, నాగమణి, ఇమాంబి మరియు తదితరులు

## అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత, ప్రతి ఒక్కరు సురక్షిత గమ్యం చేరుకోవడం పై



**నడిగూడెం జనవరి 17 (తెలంగాణ పత్రిక)**
బృందావనపురం గ్రామంలో నడిగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ప్రజా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు వేగంగా వెళ్ళవద్దు అని రోడ్డుపై ఉన్న సూచిక బోర్డులను గమనించాలని కోరారు. అతివేగం వల్ల ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించకూడదని తెలిపారు. బ్లాక్ స్పాట్స్ వద్ద పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని నిత్యం ప్రమాదాలు సంభవించకుండా ప్రజలు జాగ్రత్త పడాలని అన్నారు.

# న్యాయసేవకు మరో అడుగు, ఏఐబీఈలో ఉత్తీర్ణత సాధించిన బొబ్బ నవతారెడ్డి

**-ఏఐబీఈ ఫలితాల్లో సత్తా చాటిన బొబ్బ నవతారెడ్డి**

**-న్యాయవాద వృత్తిలో శాశ్వత ప్రాక్టీస్‌కు కీలకమైన పరీక్షలో ఘన విజయం**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 17,(తెలంగాణ పత్రిక)

చందానగర్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ (ఏఐబీఈ) ఫలితాల్లో బొబ్బ నవతారెడ్డి ఉత్తీర్ణత సాధించి తన ప్రతిభను ఘనంగా చాటారు. దేశవ్యాప్తంగా వేలాదిమంది న్యాయ విద్యార్థులు, యువ న్యాయవాదులు పాల్గొన్న ఈ కీలక పరీక్షలో విజయం సాధించడం ఆమెకు ప్రత్యేక గుర్తింపునిచ్చింది. న్యాయవాద వృత్తిలో శాశ్వత ప్రాక్టీస్‌కు అత్యంత అవసరమైన అర్హత పరీక్షగా పేరుగాంచిన ఏఐబీఈలో ఉత్తీర్ణత సాధించడం ద్వారా బొబ్బ నవతారెడ్డి న్యాయ రంగంలో అడుగులు మరింత ధైర్యంగా ముందుకు వేసే స్థాయికి చేరుకున్నారు. ఈ ఫలితం తన కృషికి వచ్చిన ఫలితమని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొబ్బ నవతారెడ్డి మాట్లాడుతూ, "హక్కు ఉన్నచోట పరిష్కారం ఉంటుంది. సత్యమేవ జయతే. అనే న్యాయ సూత్రాలను నమ్ముకుని న్యాయవాద వృత్తిని ఎంచుకున్నానని తెలిపారు.



న్యాయం, సత్యం, సమానత్వం అనే విలువలతో ప్రజలకు న్యాయసేవ అందించడమే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులో నిజాయితీతో కూడిన న్యాయ సేవల ద్వారా సమాజానికి ఉపయోగపడే విధంగా పని చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ విజయాన్ని సాధించడంలో తల్లిదండ్రుల ప్రోత్సాహం, కుటుంబ సభ్యుల సహకారం, గురువుల మార్గనిర్దేశం ఎంతో కీలకంగా నిలిచాయని ఆమె గుర్తు చేశారు. కఠినమైన సిద్ధత, నిరంతర అధ్యయనం, ఆత్మవిశ్వాసమే ఈ ఫలితానికి కారణమని పేర్కొన్నారు. బొబ్బ నవతారెడ్డి ఏఐబీఈ పరీక్షలో విజయం సాధించిన సందర్భంగా ఆమెను వారి




తండ్రి బొబ్బ విజయ్ రెడ్డి, కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, స్నేహితులు, తోటి న్యాయవాదులు, శ్రేయోభిలాషులు హృదయపూర్వకంగా అభినందించారు. ఆమె భవిష్యత్తులో న్యాయ రంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పలువురు ఆకాంక్షలు వ్యక్తం చేశారు. ఈ విజయంతో చందానగర్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచిన బొబ్బ నవతారెడ్డి, యువతకు ఆదర్శంగా నిలుస్తూ, న్యాయ రంగంలో తనదైన ముద్ర వేయాలని అందరూ ఆశిస్తున్నారు..

# అవినీతి కవలలుగా ప్రజల కష్టాన్ని దోచుకున్న బీజేపీ బిఆర్ఎస్

**- బిజెపి, బీఆర్ఎస్ అవినీతి చేసింది మేము అభివృద్ధి చేస్తాము ఒక్క అవకాశం ఇవ్వండి**

**- డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

కరీంనగర్ టౌన్,జనవరి17(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నేడు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ త్వరలో జరుగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి చైర్మన్, మేయర్ స్థానాలకు రిజర్వేషన్ స్థానాలను ప్రకటించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ఉన్న అన్ని మున్సిపాలిటీలలో 90శాతం పైగా మేం గెలుచు కోబోతున్నాము. గ్రామపంచాయతీ ఎన్నికలు తీసుకున్నట్లు ఉంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు పార్టీ డైరెక్ట్ సింబల్ లేనప్పటికీ కూడా గ్రామాల్లో 70శాతానికి పైగా ప్రజల తీర్పు కాంగ్రెస్ పార్టీ వైపు ఉంది.రేపు జరుగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా 90 శాతానికి తగ్గకుండా మెజార్టీ మున్సిపాలిటీలు కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతుంది. వాళ్ళిద్దరు కలిసిన బిజెపి బిఆర్ఎస్ పార్టీ ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకున్నా, పరోక్షంగా పొత్తు పెట్టుకున్నా రాష్ట్రంలో కాంగ్రెస్ ను దెబ్బతీయాలంటే ఆ రెండు పార్టీల మధ్య ఒక రహస్య ఒప్పందం ఉంది. గత ఎన్నికల్లో ఆ రెండు పార్టీల వారు 30 శాతానికి దాటలేదు ఈ ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్ పార్టీ ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఏ విధమైన పొత్తు పెట్టుకున్నప్పటికీ 10 శాతానికే పరిమితం అవుతారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం గురించి అందరికీ తెలుసు,రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా మహిళల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రతి పేదోడికి 200 యూనిట్ల లోపం ఉచిత కరెంటు, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, గత పది సంవత్సరాల్లో బి ఆర్ఎస్ చేయలేనటువంటి ఏ గ్రామంలో గాని ఏ ఒక్క పేదోడికి మా ప్రభుత్వము వచ్చిన సంవత్సర కాలంలోనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇచ్చి వాళ్ళ కడుపు నింపుతుంది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం,తెలంగాణ ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారు వాళ్ళకి ఎప్పుడు ఏం చేయాలో తెలుసు సరైన సందర్భం వచ్చినప్పుడు, కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. ఎన్నికల్లో ఒక గ్లోబల్ ప్రచారంతో ఏదో జరగబోతుంది ఏదో చేయబోతున్నాము నకిలీ సర్వేలు, సోషల్ మీడియాలో అన్ని అబద్ధాలు ప్రచారం చేసినా కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చాలా స్పష్టమైన తీర్పు ఇచ్చినారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా 70 శాతానికి పైగా సీట్లు ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ వైపు మేమున్నాము అంటూ, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుంది అని తెలంగాణ ప్రజలు ఒక కృతనిత్యంతో కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారు.ఈ



ఒత్తిడిలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆ నలుగురు కుటుంబ సభ్యులు మరియు బిజెపి పార్టీలో కొందరు వాళ్ళ అధికార దాహంతో ఏదో జరగబోతుంది అని అపోహలు ఉన్నారు. వారు పూర్తిగా అపోహలకే పరిమితమవుతారు.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పూర్తి ఫ్రస్టేషన్లో ఉండి మనటివరకు మా తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నారు మాకు చాలా సంపద ఉంది అని విరవిగుతూ ఆగమాగంగా రోజుకో జిల్లా పర్యటన చేస్తూ ప్రజల్ని గందరగోళానికి గురిచేస్తున్నారు.బిఆర్ఎస్ నేతలు గందరగోళంలో ఉన్నారు తప్ప ప్రజలు చాలా స్పష్టంగా ఉన్నారు ఒక ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారు. సంతోషంగా లేనిది కేసీఆర్ కుటుంబ సభ్యులు మాత్రమే పది సంవత్సరాలు రాష్ట్రాన్ని ఈ రాష్ట్ర సంపాదనను వేల కోట్లు లక్షల కోట్ల దోపిడీ చేసి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఏ విధంగా దోచుకున్నారు ఏ విధంగా విలాస జీవితాన్ని అనుభవించారో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసు. అయినప్పటికీ వాళ్లు అ సంతోషంగా ఉన్నారు తెలంగాణ ప్రజలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పూర్తి సంతోషంగా ఉన్నారు. ముఖ్యంగా కరీంనగర్ నగరాన్ని తీసుకున్నట్లయితే పది సంవత్సరాలు ఇటు బి ఆర్ఎస్ అటు భారతీయ జనతా పార్టీ, కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది, అవినీతి కవలుగా ఉండి అభివృద్ధిని చేయకుండా నగర ప్రజల కష్టార్జితాన్ని దోచుకున్నారు ఇద్దరు కలిసి ఈ కరీంనగర్ నగరాన్ని ధ్వంసం చేసింద్రు అవినీతికి అడ్డగా మార్చినారు. ఏ పని చేస్తున్నాయి కరీంనగర్ కార్పొరేషన్ లో పర్సంటేజీ కల్చర్ తో అటు బిజెపి ఇటు బిఆర్ఎస్ నాయకులు ఏ విధంగా దోచుకున్నారో కరీంనగర్ ప్రజలందరికీ తెలుసు.నేను కరీంనగర్ నగర ప్రజలకు ఒకే ఒక విజ్ఞప్తి చేస్తున్నాను, కాంగ్రెస్ పార్టీ పక్షాన ఇక్కడ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చారు, ఈ కరీంనగర్ పట్టనానికి చెందిన నాయకున్ని కరీంనగర్ ఎంపీగా గెలిపించి కేంద్రమంత్రి ని చేశారు. నగరాన్ని అభివృద్ధి చేయడానికి ఒక్క అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఇవ్వండి ఎందుకంటే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంది,రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి ఏ విధంగా జరుగుతుందో మీరందరూ చూస్తున్నారు.మన కరీంనగర్ కూడా హైదరాబాదు లాగా అభివృద్ధి కావాలంటే నగర ప్రజలు ఈసారి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. బిజెపి బీఆర్ఎస్ పార్టీలకు రెండుసార్లు అవకాశం ఇస్తే ఏ విధంగా దోచుకున్నారో మీరంతా చూశారుస్మార్ట్ సిటీ పనులలో గాని కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో గాని ఏ విధంగా అవినీతి జరిగింది, జేబులు నింపుకోవడానికి మాత్రమే వారు పని చేశారు.ఇంటింటికి తాగునీరు ఇస్తామని చెప్పినారు కానీ ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో తాగునీరు ఇవ్వడం లేదు,ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలుతుంది, బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు వారి భూకబ్జాలు కానీ అవినీతి కానీ ఏ విధంగా తారస్థాయికి చేరిందో మనం చూసాం.గతంలో సిపి అభిషేక్ మహంతి ఉన్నన్ని రోజులు బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు కాలు అడుగు బయట పెట్టడానికి భయపడ్డారు. ఈరోజు అలాంటి నాయకులే మళ్లీ మరో అవతారంతో బిజెపిలోకి వెళ్తున్నారు. అవినీతి రూపం మారుతుంది తప్ప అవినీతి మారడం లేదు. కరీంనగర్ పట్టణ ప్రజలు బిజెపి కి గాని బిఆర్ఎస్ పార్టీకి గాని మరొకసారి ఓటు వేస్తే అవినీతి కి పట్టం కట్టినట్లు అవుతుందని,కరీంనగర్ లో ఉన్నటువంటి విజ్ఞులైన ప్రజలు జర్నలిస్టులు మేధావులు కరీంనగర్ అభివృద్ధి కోసం ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాం.గత పది సంవత్సరాలలో ఖాళీ జాగా కనబడితే దాన్ని కబ్జా చేసే పరిస్థితి కనపడింది. స్మార్ట్ సిటీ సేఫ్ సిటీగా ఉండాలంటే ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.ఈ రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నారు కంటోన్మెంటు ఉపనిధికా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికలు ఇందుకు ఉదాహరణ భవిష్యత్తు ఎన్నికలలో ఇదే పునరావృతం అవుతుంది.మరో ఐదు సంవత్సరాలు కూడా ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే ఉంటుందని, రేవంత్ రెడ్డి గతంలో ఆరు సీట్లు ఉన్న కాంగ్రెస్ పార్టీని 66 సీట్లకు తీసుకువచ్చి న నాయకత్వం గల వ్యక్తి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లకు పైగా గెలిచి మరొకసారి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతుంది. బిఆర్ఎస్ బిజెపి నేతలకు అబద్ధాలు ఆడడం అలవాటుగా మారింది. నాసిరకం పనులతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది, విజిలెన్స్ ఎంక్వయిరీ నడుస్తుంది, ఎన్నికల తర్వాత దానిని పూర్తిగా ప్రక్షాళన చేస్తాము, లోటుపాట్లు ఎక్కడ ఉన్నాయో తెలుసుకొని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం. డంపింగ్ యార్డ్ సమస్య కూడా పరిష్కరిస్తామని,కాంగ్రెస్ పార్టీకి ఒక ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక ఉంది దాని బహిర్గతం చేయకుండా సమయం సందర్భం వచ్చినప్పుడు ఆచరణలోకి తీసుకు వెళ్తాం,రేపటి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకొని కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం అని అన్నారు.ఈ సమావేశంలో నాయకులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మేనేని రాజనర్సింగారావు, ముద్దం తిరుపతి, ముద్దసాని రంగన్న, బానోతు శ్రవణ్ నాయక్, కొర్వి అరుణ్ కుమార్, రామిడి రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి, లింగంపల్లి బాబు, ముద్దం తిరుపతి, కుంభాల రాజ్ కుమార్, సిరికొండ శివప్రసాద్, నెల్లి నరేష్, కంకణాల అనిల్ కుమార్,ఇరుమళ్ళ మల్లేశం, ఇమ్రాన్,పెంట శేఖర్,పర్వత మల్లేశం, అందశంకర్,దీకొండ శేఖర్, బత్తుల రాజకుమార్,మంద మహేష్,సత్తినేని శ్రీకాంత్, దుబాసి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఘనంగా ముగింపు

ఇల్లంతకుంట జనవరి 17 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలం జంగారెడ్డి పల్లి గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించిన శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. జాతర చివరి రోజు శనివారం ఉదయం నిర్వహించిన రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయం చుట్టూ స్వామివారి రథాన్ని ఊరేగింపుగా తిప్పారు. భక్తులు భజనలు, మంగళవాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగుతూ స్వామి నామస్మరణ చేశారు. ఆలయ పరిసరాలు భక్తి వాతావరణంతో మార్మోగాయి. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధల మధ్య విజయవంతంగా ముగిశాయి.

# గ్రామ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు కేటాయించండి

**-బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రం.**



హుజురాబాద్ జనవరి 17 (తెలంగాణ పత్రిక)

ఇల్లందకుంట మండల కేంద్రంలోని కనగర్తి గ్రామానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలని కోరుతూ, గ్రామానికి చెందిన అన్ని పార్టీల నాయకులు కలిసి కరీంనగర్‌లో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కనగర్తి గ్రామంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రాన్ని మంత్రి కి అందజేశారు.గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన కీలక పనులపై ఈ ప్రతినిధి బృందం మంత్రి దృష్టికి తీసుకువెళ్లింది. దీనికి స్పందించిన బండి సంజయ్ కుమార్ కనగర్తి గ్రామ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కనగర్తి గ్రామానికి చెందిన అన్ని పార్టీల నాయకులు మట్ట పవన్ రెడ్డి,మట్ట గోపాల్ రెడ్డి,రాజిరెడ్డి, రామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ విజేతలకు రవాణా శాఖ అధికారుల అభినందనలు



కామారెడ్డి జనవరి 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాతాడ్వాయి మండల కేంద్రంలో జరిగినక్రికెట్ పోటీలలో విజేతలుగా నిలిచిన యువతకు రవాణా శాఖ అధికారులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యువతలో రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహాయక మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ కె మధుకర్ మాట్లాడుతూ, యువత రహదారి భద్రతకు మార్గదర్శకులుగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రాణాపాయాలు ఏర్పడతాయని హెచ్చరించారు. రహదారి నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని యువతను ఉద్దేశించి వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయక మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్లు శ్రవణ్, కృష్ణ తేజ పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## బాధిత కుటుంబానికి సర్పంచ్ చింత రవి ఓదార్పు

దేవరుప్పుల, జనవరి 17 (తెలంగాణ పత్రిక):



దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన ప్రముఖ చిరు వ్యాపారి గజ్జి నాగయ్య (70) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మరణించగా ఆయన పార్థివ దేహానికి గ్రామ సర్పంచ్ చింత రవి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మరాఠీ కొండయ్య, చింత లక్ష్మయ్య, శ్రీను, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లబోయిన.గిరి యాదవ్, ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి మహేష్, పార్టీ సీనియర్ నాయకులు బిళ్ళ యాదవ రెడ్డి, తాళ్లపల్లి యాదగిరి, మరాఠీ క్రిష్ణ, ఈదునూరి శేఖర్ రెడ్డి, మొలుగూరి సోమనర్సయ్య, మహమ్మద్ పాషా, కెమిడి సోమయ్య, యువజన నాయకులు గుండె రమేష్, ఎల్లబోయిన మహేష్, గాదరి శ్రీకాంత్, రెడ్డిరాజుల లక్ష్మణ్, బండ వంశీ, చింత శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## నరసింహుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

-శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో అన్నదానం నిర్వహించిన జెలమోని రవీందర్

ఇబ్రహీంపట్నం జనవరి 17 (తెలంగాణ పత్రిక ):-



శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దీవెనలతో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని జలమోని రవీందర్ ఆకాంక్షించారు.మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డు పక్కన ఉన్న ప్రఖ్యాత స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం కీ.శే.జలమోని రాములు ముదిరాజ్-వెంకమ్మ దంపతుల జ్ఞాపకార్థం జెలమోని రవీందర్ మాధవి దంపతులు భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....నిత్యం వందలాది మందితో భక్తులతో కిటకిటలాడే గొప్ప పుణ్యక్షేత్రమనీ,ఇక్కడ స్వయంభుగా కొన్ని వందల ఏళ్ల క్రితం వెలసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఎంతో మహిమగల స్వామియని,కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమని స్వామి దర్శనానికి హైదరాబాద్,ఇంకా రాష్ట్రం నలుమూలల నుంచి కూడా భక్తులు వస్తుంటారని,అందులో శనివారం స్వామివారి ప్రత్యేక దినం కావడంతో వేలాదిమంది భక్తులు దర్శించుకుంటారని అన్నారు.అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదనే సుక్తితో తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఇల్లంతకుంట జనవరి 17 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి జాతరలో భాగంగా శనివారం నిర్వహించిన రథోత్సవంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు, ధర్మకర్తలు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్య, పార్టీ నాయకులు పసుల వెంకటి, ఒగ్గు రమేశ్, గ్రామ సర్పంచ్ మంజుల-రమేశ్, రాజు, బాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సర్పంచ్‌లకు శిక్షణా శిబిరాలు

-ఒక్కొక్కరికి రూ.5,000 ఖర్చు.. టీజీఐఆర్డీ ఆధ్వర్యంలో తరగతులు

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 17, తెలంగాణ పత్రిక.



రాష్ట్రంలో ఇటీవల ఎన్నికైన కొత్త సర్పంచులకు సమగ్ర అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ నెల 19 నుంచి వచ్చే నెల 21 వరకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ టీజీఐఆర్డీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. ప్రతి జిల్లాలోని సర్పంచులను ఐదు బృందాలుగా విభజించి, ఒక్కో బృందంలో 50 మంది చొప్పున, 5 రోజుల పాటు ఆయా జిల్లాల కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ శిక్షణలో భాగంగా సర్పంచుల బస, భోజనం, శిక్షణా ఏర్పాట్లకు ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.5,000 వరకు ఖర్చు చేయనున్నారు. సమగ్ర అవగాహన కల్పించడమే లక్ష్యం శిక్షణ తరగతుల్లో సర్పంచులకు అధికారాలు, విధులు గ్రామ పాలన విధానం ఆర్థిక నిర్వహణ, నిధుల వినియోగం గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల అమలు పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన వంటి అంశాలపై నిపుణులు శిక్షణ అందించనున్నారు. కలెక్టర్లకు ఆదేశాలు ఈ శిక్షణా కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్పంచులు గ్రామాల అభివృద్ధిలో సమర్థవంతంగా పనిచేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ శిక్షణను అత్యంత ప్రాధాన్యతగా చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# జనవరి 19న జరగనున్న కలెక్టరేట్ ధర్నా విజయవంతం చేయండి...

-సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్.

వీణవంక ప్రతినిధి,జనవరి 19( తెలంగాణ పత్రిక):



కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, ఈనెల 19వ తేదీన కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా వ్యాప్త జీపు జాత, శనివారం రోజున వీణవంక మండల కేంద్రానికి చేరుకుంది.మండల కన్వీనర్ సిఐటియు పిల్లి రవి యాదవ్ స్వాగతం పలికారు.జాతను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ లు మాట్లాడుతూ... సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక,సంఘాల ఆధ్వర్యంలో, కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం, తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టం యధావిధిగా కొనసాగించాలని, వి బి జి రాంజీ చట్టశీను ఉపసంహరించుకోవాలని, విత్తన సవరణ బిల్లు, మరియు విద్యుత్తు సవరణ 2025 బిల్లు ఉపసంహరించాలని, నాలుగు ప్రధాన డిమాండ్లతో, దేశవ్యాప్త ఆందోళన పోరాటాలు చేస్తున్నమని, దానిలో భాగంగానే కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రెండు రోజులపాటు జీపు జాత నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ మోసాలను పెట్టుబడుదారులకు కొమ్ముగాసే కుట్రలను ప్రజల్లో చర్చ పెట్టి, చైతన్యం చేసేందుకు ఈ యాత్ర ఉపయోగబడుతుందని, అలాగే ఈ నెల 19వ తేదీన అన్ని జిల్లాలో కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నా నిరసనలు చేపడుతున్నామని ఇప్పటికైనా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకొని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపివేయాలని, లేనట్లయితే, తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ అనుబంధ సంఘాల నాయకులు, మద్రి రవీందర్, మహంకాళి కొమరయ్య, తడిగొప్పుల రాజయ్య, మంత్రి రవి, డి వెంకటేష్, శంకర్,రమేష్, రమేష్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కొత్తగూడ మండలాన్ని ములుగు జిల్లాలో కలపాలి

-మేడారం లో జరిగే క్యాబినెట్ సమావేశంలో లో ఆదివాసీ సమస్య పై చర్చించాలి

-కొత్తగూడ మండల తుడుం దెబ్బ నాయకుల డిమాండ్

పెద్ద గూడూరు/కొత్తగూడ/గంగారం:- జనవరి 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ, గంగారం మండలాల ఆదివాసుల ఆరాధ్య దైవం. తెలంగాణ కుంభమేళ ఆసియా ఖండం లోనే అతిపెద్ద గిరిజన జాతర, శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఈనెల జనవరి 28-31 వరకు ఉన్నందున ప్రారంభనికి, అలాగే తొలిసారి రాష్ట్ర క్యాబినెట్ సమావేశం మేడారం లో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి శ్రీసమ్మక్క సారలమ్మ జాతర విశిష్టతను ప్రపంచ నలుమూలలకు తెలిసే విధంగా కృషి చేస్తున్న, తెలంగాణ రాష్ట్ర మంత్రి రాయి బండని ఆడబిడ్డ దనసరి సీతక్క కు తుడుం దెబ్బ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ నాయకులు మాట్లాడుతూ... మేడారం లో జరుగుతున్న క్యాబినెట్ సమావేశంలో 5వ, షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంత చట్టాలు హక్కులు కాపాడాలని ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు పూర్తి స్థాయి లో ఆదివాసీలకు పోడు భూములకు పట్టాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. ఆదివాసీ నిరుద్యోగుల కోసం స్పెషల్ ఐ టి డి ఏ డి ఎస్ సి తో పాటు, జీవో నెంబర్ 03 ని పునరుద్ధరణ చేయాలి. ఐటీడీఏ లో ఉన్న 29 శాఖలలో ఉన్న ఖాళీలను ఆదివాసీలతో భర్తీ చేయాలి. ఐటీడీఏ పరిధిలో ఉన్న 29 శాఖల జీవో లను చట్టం చేయాలి. గతంలో జిల్లాల పునరుద్దరణ సరైన పద్ధతులో చేయకపోవడం వల్ల పరిపాలనకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో జిల్లాల సర్దుబాటు చేస్తామని ప్రకటించడంతో, ములుగు నియోజకవర్గంలో ఉన్న కొత్తగూడ అదేవిధంగా గంగారం మండలాలను ములుగు జిల్లాలో కలపాలని, ఐటీడీఏ పరిధిలో ఉన్న ఉమ్మడి కొత్తగూడ మండలం ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లాలో ఉన్నందున, ఐటీడీఏ అధికారుల పరివేక్షణ లేకపోవడంతో ఆదివాసీలు సమస్యలతో సతమతమవుతున్నదన్నది నగ్నసత్యం. దీన్ని దృష్టిలో పెట్టుకుని మంత్రి సీతక్క ప్రత్యేకమైన చొరవ తీసుకొని, ఉమ్మడి కొత్తగూడ మండలం ని ములుగు జిల్లాలో కలిపే విధానంగా చర్యలు చేపట్టాలని, మేడారంలో జరిగే క్యాబినెట్ సమావేశంలో ఆదివాసీ సమస్యపై చర్చించాలని కోరారు. కొత్తగూడ, గంగారం మండలాల ఆదివాసీలు ములుగు జిల్లాలో ఈ రెండు మండలాలను కలిపేంత వరకు పోరాడాలని, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం, తుడుం దెబ్బ కొత్తగూడ మండల అధ్యక్షుడు పూణెం సందీప్, ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య, తుడుం దెబ్బ నాయకులు ఇర్ప రవి, తుర్స కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రచారం చేసిన నన్ను ఓడించారు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సంగారెడ్డి జనవరి 17 తెలంగాణ పత్రిక...





సంగారెడ్డిలో ఇళ్ల పట్టాలు, ఇండ్ల జాగలు ఇప్పిస్తానని శనివారం జరిగిన గంజి మైదాన్ సమావేశంలో కాంగ్రెస్ నాయకుడు జగ్గారెడ్డి తన అనుభవాన్ని ప్రజలతో పంచుకున్నారు. అనుభవం అంటే సంగారెడ్డి తన ఓటమిపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ యొక్క గంజి మైదాన్ లో, మొదటిసారిగా ఇందిరా గాంధీ వచ్చి పోయారు కాబట్టి తదనంతరం వారసత్వంగా వచ్చినటువంటి తన మనుమడు రాహుల్ గాంధీ వచ్చినకూడా నేను పిలిచి సంగారెడ్డిలో సమావేశం పెద్దగా ప్రచారం చేసినప్పటికీ తనని ఓటమి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరా గాంధీ మనుమడు రాహుల్ గాంధీని పిలిపించిన ఇక్కడ ఉన్న అందరూ అవర పరచారేమో అని ఫీలయ్యా. నా ఓటమికి ఇక్కడ మేధావులే కారణం సంగారెడ్డిలో నేను ఎప్పుడు కూడా పోటీ చేయను అని ఆయన వాగ్దానం చేశారు. సంగారెడ్డిలో నా భార్య నిర్మల రెడ్డి పోటీ చేసిన కూడా నేను చేస్తా కానీ సంగారెడ్డిలో మాత్రం ప్రచారం చేయను అని అన్నారు. నేను ఓడిన గాని ప్రజలకు మేలు చేస్తున్నాను అపకారం ఏమి చేయలేదు కానీ నన్ను ఓటమిపాలు చేశారు ప్రజలు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతమంది వచ్చారు గాని ఇన్ని ఇండ్ల జాగలు ఇచ్చాను కానీ ఎవరు కూడా నన్ను ఆదుకోలేదని ఆయన సమావేశంలో తెలిపారు. ఈ పని చేసిన ప్రజల కోసమే నా జీవితం అంకితం అని ఆయన తెలిపారు. జీవితంలో నేర్పిన పాఠాలను మర్చిపోనని మరోసారి ఆయన తెలిపారు. సంగారెడ్డి తప్పించి ఎక్కడైనా ప్రచారం చేయడానికి సిద్ధంగా ఉన్నాను గానీ సంగారెడ్డిలో మాత్రం ప్రచారం చేయలేను అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తూపాజీ అనంత కిషన్. బొంగుల రవి, మరియు లక్ష్మణ్, సంతోష్ కుమార్, పట్టణ కాంగ్రెస్ యువజన నాయకులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా ప్రభుత్వ కాంగ్రెస్ ప్రభుత్వ సేవలు





- ఆత్మకూర్--దామెర పాస్టర్ల ఐక్య క్రిస్మస్ వేడుకల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
- కేక్ కట్ చేసి వేడుకల ప్రారంభం

ఆత్మకూర్, జనవరి 17: (తెలంగాణ పత్రిక):

కులమతాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వ్యక్తికి సహకారం అందిస్తుందని, ప్రజలందరిపై ఏసుప్రభువు దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. అక్కంపేట గ్రామంలోని ఐపీసీ చర్చ్ పాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మకూర్--దామెర మండలాల పాస్టర్ల ఐక్య క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వంలో కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం, సంక్షేమం అందించే దిశగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని సూచించారు. అనంతరం అక్కంపేట గ్రామానికి చెందిన 11వ వార్డు సభ్యురాలు సిలువేరు కవిత--ప్రసాద్ దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, అధైర్యపడవద్దని, తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు, క్రైస్తవ సంఘ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీల అవగాహన టార్చ్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 17, తెలంగాణ పత్రిక.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎంకప్ క్రీడా పోటీల సందర్భంగా క్రీడాకారుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో నిర్వహించిన టార్చ్ ర్యాలీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రారంభించారు ముందుగా దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులతో కలిసి టార్చ్ ర్యాలీని ప్రారంభించారు అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో ఆతరువాత అశ్వారావుపేట మండలం తిరుమలకుంట మామిళ్లవారిగూడెం గ్రామపంచాయతీల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు మండల నాయకులు కార్యకర్తలతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు యువతను శారీరకంగా





మానసికంగా బలంగా తీర్చిదిద్దుతాయన్నారు గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలు యువకులు క్రీడలవైపు ఆసక్తి చూపించి రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలన్నారు సీఎం కప్ లాంటి పోటీలు గ్రామీణ ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగపడతాయన్నారు అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ఈ అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అశ్వారావుపేట నూతన మున్సిపాలిటీ ఎన్నికలపై అవగాహన కార్యక్రమం త్వరలో నిర్వహించనున్న మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా ఎన్నికలకమిషన్ రిజర్వేషన్లు ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ వార్డు కౌన్సిలర్ ఎన్నికల విధివిధానాలు రిజర్వేషన్ విధానం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు.

# మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా ఇర్పా సుకన్య సునీల్ ప్రమాణ స్వీకరణ మహోత్సవం

-మేడారం ట్రస్ట్ బోర్డు కొత్తగూడా మండల డైరెక్టర్ గా పులుసం పుష్పలత శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజనుల మహాకుంభమేళా. శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర. 2026 మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ఇరుప సుకన్య సునీల్ దొర, రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, వివో వీరస్వామి చేతులమీదుగా, అలాగే కొత్తగూడ మండల డైరెక్టర్ గా పులుసం పుష్పలత శ్రీనివాస్ లు, తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య ల చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేశారు. తధానంతరం కొత్తగూడ



మండల డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన పులుసం పుష్పలత శ్రీనివాస్ లను, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, కొత్తగూడ మండల కాంగ్రెస్ నాయకులు శాలువతో సన్మానించి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పులుసం పుష్పలత శ్రీనివాస్ మాట్లాడుతూ.. మా డైరెక్టర్ పదవులకు సహాకరించిన మంత్రి సీతక్క , ములుగు జిల్లా డీసీసి అధ్యక్షుడు పైడాకుల అశోక్ , చైర్మన్ ఇర్ప సుకన్య -సునిల్, యువనేత సూర్య కుమార్, మార్కెట్ కమిటీ ములుగు జిల్లా చైర్మన్ రేగా కళ్యాణి, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని, కాంగ్రేస్ పార్టీ ప్రతి గ్రామ పార్టీ అధ్యక్షులకు, యూత్ నాయకులకు, మండల మహిళలకు పేరు పేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు. ప్రతీ ఒక్కరు శ్రీ మేడారం సమ్మక్క సారాలమ్మ ల జాతరకు వచ్చి, భక్తి శ్రద్దలతో అమ్మవార్లను దర్శనం చేసుకోవాలని, మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, యూత్ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళలు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో గుడిసెలు కాల పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు

నర్సంపేట జనవరి 17 తెలంగాణ పత్రిక

దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వారి ఆధ్వర్యంలో నర్సంపేటలోని ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ భూమిలో ఈ 2020 లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లు సుమారు 500 మంది గుడిసెలు వేయడం జరిగింది, నాటినుండి నేటి వరకు అక్కడే ఎండకు ఎండుకుంటూ వానకు తడుచుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు, గతంలో గుర్రపు రమాదేవి బైరి భవానీలు జెసిబి లు పెట్టి మా గుడిసెలు తొలగించి మమ్ములను కులం పేరుతో దూషించిన వారి మీద కేసు పెట్టడం జరిగింది, 10/1/2025 నాడు ఆర్డీవో 111 వన్ ప్రభుత్వ భూమిని పరిశీలించిన, రోజు రాత్రి గుర్రపు రమాదేవి బైరుభవాని గుర్రపు రాజు వేల్పుల



కన్నయ్య వేల్పుల శీను చిలువేరు కొమురయ్యలు మా గుడిసెలు పీకి గుడిసెలోకి కరెంటు వైర్లను తొలగించి మోటార్ల సహాయంతో వాగు నుండి గుడిసెలు వేసుకున్న స్థలాన్ని నీళ్లతో నింపినారు. మేము 11/1/2025 రోజున ఏసీబీ కి అప్లికేషన్ ఇచ్చుము 20/12/2025 రోజున వేల్పుల మినీషా వేల్పుల కన్నయ్య వారితో కొంతమంది వచ్చి మా గుడిసెలకు నిప్పంటించినారు, ఈ విషయం మేము ఆర్డీఓ ని కలవగా తాహసిల్దార్ కి రెఫర్ చేయగా తాహసిల్దార్ సైట్ మీదికి ఆర్ ఐ ని జిపి ఓను ఇంక్వైరీ పంపినారు. అయినా గాని నేటి వరకు మాకు రిపోర్ట్ ఇవ్వడం లేదు దయచేసి రిపోర్టు ఇచ్చి గుడిసె వాసులను ఆదుకోవాలని ఆర్డీఓ కి విజ్ఞప్తి చేయుచున్నాము, మా గుడిసెలు కాలబెట్టిన దుండగులపై హత్యాయత్నం కేసు ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కింద కేసు నమోదు చేయాలని దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో నాగిశెట్టి బిక్షపతి జిలకర యాకయ్య తెప్ప విజయ తోట సుకన్య తోట విజయ నాగవతులత జన్ను వెంకటరాజ్యం ఎండి రజియా తదితరులు పాల్గొన్నారు.

# విఎస్ఐఎస్ఎఫ్--2026కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

-విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్

-సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లను పరిశీలించిన విద్యాశాఖ డైరెక్టర్

సంగారెడ్డిజనవరి 17 తెలంగాణ పత్రిక...

రాష్ట్రం, జిల్లా ప్రతిష్టను ఇనుమడింపజేసేలా సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ (ఎస్సై ఎస్ఎఫ్ఐ)--2026 నిర్వహణకు అన్ని విధాల పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈనెల 19 నుంచి రామచంద్రపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్--2026 ఏర్పాట్లను శనివారం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గాడియం స్కూల్ ప్రాంగణమంతా కలియతిరిగి సైన్స్ ఫెయిర్‌కు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా తనిఖీ చేశారు.ప్రధానంగా ఎంట్రెన్స్, ఎగ్జిట్ మార్గాలు, సూచిక బోర్డుల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్లు, భద్రతా చర్యలు, వసతి సౌకర్యాలు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు. సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనే విద్యార్థులు,ఉపాధ్యా యులు, అతిథులకు అవసరమైన వసతి, భోజనం, రవాణా ఏర్పాట్లపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సౌత్





ఇండియా నలుమూలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు, అతిథులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేయాలన్నారు. ఎగ్జిబిట్లను ప్రదర్శించేందుకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని స్పష్టం చేశారు. సైన్స్ ఫెయిర్‌ను తిలకించేందుకు వచ్చే సందర్శకులకు కూడా సులభంగా చేరుకునేలా, స్పష్టమైన సూచికలు, భద్రతా చర్యలు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసిన అన్ని కమిటీల సభ్యులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన వసతి, భోజనం, రవాణా, భద్రత, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్యుత్, తాగునీరు తదితర విభాగాల కమిటీలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు చేపట్టాలన్నారు. ఆరు రాష్ట్రాల నుంచి పాల్గొన నున్న విద్యార్థులు ఆనందంగా, ఉల్లాసంగా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనేలా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, నోడల్ అధికారి లింబాజీ, ఫ్రంట్ ఆ మీడియా కమిటీ కన్వీనర్ ఎండి.జాకీర్ హుస్సేన్ మండల విద్యాశాఖ అధికారులు, నాగేశ్వర్ నాయక్, రాములు, విద్యాసాగర్, విజయకుమార్, వెంకట్ నర్సిములు, అనురాధ వివిధ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

-అధ్యక్షులుగా మాదాసి రవి కార్యదర్శి గా పాడాల రవికుమార్ ఏకగ్రీవం



నర్సంపేట/నెక్కొండ జనవరి 17 తెలంగాణ పత్రిక

నెక్కొండ మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మాదాసు రవి కార్యదర్శి పడాల రవికుమార్ కోశాధికారి బొల్లం రాములు ఆధ్వర్యంలో ఈరోజు చిన్న కొర్పోల్ గ్రామంలో నూతన మున్నూరు కాపు సంఘం కమిటీ ఎన్నుకోవడం జరిగినది చిన్న కొర్పోలు గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు గా ఆత్మకూరి సతీష్ ఉపాధ్యక్షులు పడాల రాజు పులి రంజిత్ కార్యదర్శి ఆత్మకూరు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఆత్మకూరు సారయ్య కోశాధికారి గజ్జల గోపాల్ సహాయ కోశాధికారి ఆత్మకూరు సారంగపాణి ఆర్గనైజర్ గజ్జల సంతోష్ గజ్జల సహాయ ఆర్గనైజర్ గజ్జెల సతీష్ కార్యవర్గ సభ్యులు ఆత్మకూరు శ్రీనివాస్ ఆత్మకూరు శ్రీనివాస్ సాంబయ్య పడాల రాజకుమార్ ఆత్మకూరు రాంబాబు సలహాదారులు గై సంపత్ పులి రాజు ఆడిటర్ గజ్జల సంపత్ గా పై వ్యక్తులను నూతన కమిటీ సభ్యులుగా మండల సంఘం ఆధ్వర్యంలో కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది, సంఘం అధ్యక్షులు మాదాసు రవి మాట్లాడుతూ గత కొంత కాలంగా సంఘం కమిటీ లేనందున జరిగిన కొన్ని ఇబ్బందుల దృష్టా మాట్లాడడం జరిగింది ఇక నుండి సంఘం కమిటీ సభ్యులందరూ ఒకరికి ఒకరు తోడుగా ఉంటు ఐకమత్యంగా ముందుకు సాగాలని మాట్లాడుతూ చిన్న కొర్పోలు గ్రామంలో అందరు ఐక్యతతో ఉంటు మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణం కూడా చేపట్టాలని అది అందరి ఐకమత్యంతో ఉన్నప్పుడే సాధ్యమవుతుందని మాట్లాడం జరిగింది అన్ని విషయాలలో ఎల్లప్పుడు మండల సంఘం మీకు తోడుగా ఉంటుందని మండల సంఘం నుండి గ్రామ సంఘంనకు హామీ ఇవ్వడం జరిగినది.

# జనవరి 28న ముఖ్యమంత్రి (సీఎం) కప్ పోటీలు



కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 17.

కోటగిరి ఉమ్మడి మండలాలలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ క్రీడ శాఖ విభాగం వారి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో సీఎం కప్ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఉపాధ్యాయులు, నాయకులు. పోతంగల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నుంచి బస్టాండ్ వరకు విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాభివృద్ధి అధికారి శంకర్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కప్ గత విద్యా సంవత్సరం నుంచి నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో భాగంగానే జనవరి 22 నుండి 28 తేది వరకు గ్రామాలలో నిర్వహించటం జరుగుతుందన్నారు.ఈ నెల 31 వరకు మండల స్థాయిలలో మహిళలకు, పురుషులకు కలిపి, కబడ్డీ, ఖోఖో,వాలీబాల్, రన్నే, జంప్, యోగ, క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత సంవత్సరంలో మూడు టీంలు జిల్లా, రాష్ట్ర స్థాయిలో అవార్డులు తీసుకున్నారని, నూతన సర్పంచులు, స్థానిక నాయకులు గ్రామపంచాయతీ కార్యదర్శుల సహకారంతో మన గ్రామాలలో ఉన్న క్రీడాకారులకు ప్రోత్సహించి సహకరించాలని వారిని కోరారు. ప్రతి గ్రామంలో క్రీడాకారులను ప్రోత్సహించి, జిల్లా రాష్ట్రస్థాయి కేంద్రస్థాయిలో ముందుకు వెళ్లడానికి వారిని ప్రోత్సహించే బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, కల్లూరి సంధ్య, హన్మాండ్లు, ఎంపీడీవో చందర్, మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు, కార్యదర్శులు, నాయకులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగన్న మెట్ల భవి, పోచారం ప్రాజెక్ట్‌లను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి కి 5 కోట్లు మంజూరు

-ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్రావు

కామారెడ్డి, జనవరి 17, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ నిరంతర కృషి ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం నాగన్న మెట్ల భవి పోచారం ప్రాజెక్ట్‌లను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయడానికి 5 కోట్ల నిధులకు జీవోజారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ద్వారా ఈ రూ.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. గతంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ని నాగన్న మెట్ల భవి, పోచారం ప్రాజెక్ట్‌లకు ఆహ్వానించి, ఈ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. అనంతరం శాసనసభ సమావేశాల్లో కూడా ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, పలు మార్లు ౧+ఱణజ కార్యాలయాలను సందర్శించి అధికారులతో సమావేశమై, ఈ ప్రాంతాల ప్రాధాన్యతను, అభివృద్ధి అవకాశాలను వివరించారు. ఈ ప్రాజెక్టుల అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలుకల్పించడంతో పాటు, ఈ ప్రాంతంలో పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులను మంజూరు చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధులతో పర్యాటక మౌలిక వసతులు మెరుగుపడి, ప్రాంత ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## హామీ ఇచ్చి నెరవేర్చని జిల్లా కాంగ్రెస్ మంత్రులపై ధ్వజమెత్తిన టిడిపి నేతలు



తెలంగాణ పత్రిక జనవరి 17 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జిల్లా నేతలు కేతినేని హరీష్, వాసిరెడ్డి భాస్కర్ రావు లు మాట్లాడుతూ తెలంగాణలో బి ఆర్ ఎస్ ను గద్దె దించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల శ్రమ కృషి ఉందని కాంగ్రెస్ నాయకత్వానికి మొత్తం తెలుసని అన్నారు, ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ఒకరి తర్వాత ఒకరు పార్టీ ఆఫీస్ కి వచ్చి మీ కార్యకర్తల బలంతోనే పార్టీ అధికారంలోకి వచ్చిందని పదేపదే అభినందన తెలిపి మీ కార్యకర్తలకు మా కృషి ఎల్లప్పుడూ ఉంటదని హామీ ఇచ్చి పార్టీ కార్యాలయాన్ని రెగ్యులేజేషన్ చేస్తానని, మార్కెట్ కమిటీలలో నామినేట్ పదవుల్లో మా కార్యకర్తలతో పాటు మీ కార్యకర్తలకు చోటు కల్పించి న్యాయం చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు అతీలేదు గతి లేదు అని అన్నారు, ఖమ్మం జిల్లాలోని రాజకీయ పార్టీల ఆఫీసులను రెగ్యులేజేషన్ చేశారు కానీ టిడిపి మీద అంత కక్షేమీ ఇప్పటివరకు చేయలేదని అన్నారు, మాట తప్పారని తెలుగు దేశంపార్టీ కార్యకర్తలు ఆక్రోశంతో ఉన్నారని అన్నారు, రేపు జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో మాట తప్పిన కాంగ్రెస్ కు గట్టిగా బుద్ధి చెబుతామని ఇది ఖమ్మం జిల్లా నుండి మొదలవుతుందని మీ గలుపుకు నిద్రపోకుండా శ్రమించిన మేమే మీ ఓటమి కోసమే నిద్రపోకుండా పని చేస్తామని హెచ్చరించారు, రేపు ఖమ్మం పర్యటనకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారు, మీరైనా స్పందించి కొంత చొరవ తీసుకొని పార్టీ ఆఫీసుని రెగ్యులైజేషన్ చేయించాలని కోరుతున్నామన్నారు, ఈ కార్యక్రమంలో కర్నాటి సీతారాములు, జక్కంపూడి రామానుజన, వేమూరు సుబ్బారావు, దొడ్డపనేని నరసింహారావు, కొండ బాల అశోక్, దామాల శివ, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## చిన్నారి మిస్సింగ్ కేసును అరగంటలో చేదించిన కామారెడ్డి పోలీసులు

కామారెడ్డి , జనవరి 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తల్లితో కలిసి బస్సులో ప్రయాణిస్తున్న ఏడేళ్ల చిన్నారి ప్రయాణికుల రద్దీలో అదృశ్యమైంది. కామారెడ్డి పట్టణ పోలీసులకు సమాచారం రావడంతో ప్రత్యేక బృందలతో గాలించి కేవలం అరగంటలో చిన్నారి ఆచూకీ కనిపెట్టి తల్లికి అప్పగించారు. ఈ ఘటన శుక్రవారం కామారెడ్డి పట్టణంలో చోటుచేసుకుంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం.. పాల్వంచ మండలం ఫరీద్ పేట గ్రామానికి చెందిన మహిళ శుక్రవారం తన పిల్లలతో కలిసి పాల్వంచ మర్రి వద్ద బస్సు ఎక్కి కామారెడ్డికి వస్తోంది. బస్సులో ప్రయాణికులు అధికంగా ఉండడంతో తనకు తెలియకుండానే మార్గమధ్యలో చిన్నారి బస్సులో నుంచి దిగిపోయింది. అనంతరం సదరు మహిళ కామారెడ్డి బస్టాండ్లో బస్సు దిగిన అనంతరం కూతురు కనిపించకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురైంది. వెంటనే కామారెడ్డి పోలీసులకు సమాచారం చేరవేయగా పట్టణ సీఐ నరహరి విషయాన్ని ఎస్పీ రాజేష్ చంద్ర , ఏఎస్పీ చైతన్య రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ నరహరి ఆధ్వర్యంలో ఐదు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి బస్టాండ్ పరిసర ప్రాంతాలు, రహదారుల్లో సీసీటీవీ కెమెరాల ఆధారంగా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు వేగంగా స్పందించడంతో కేవలం అరగంట వ్యవధిలోనే తప్పిపోయిన చిన్నారిని సురక్షితంగా గుర్తించి ఆమె తల్లి చెంతకు చేర్చారు. తప్పిపోయిన ఏడేళ్ల చిన్నారిని అతి తక్కువ సమయంలో గుర్తించి తల్లికి అప్పగించినందుకు సీఐ నరహరితో పాటు ప్రత్యేక బృందం సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# విద్యుత్ మరియు మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి

తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి తొర్రూరు మున్సిపల్ మరియు విద్యుత్ శాఖ అధికారులతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో తొర్రూరు పట్టణ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ, విద్యుత్ సరఫరాలో లోపాలు, తరచుగా జరుగుతున్న విద్యుత్ అంతరాయాలు వంటి అంశాలపై ఎమ్మెల్యే అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వేగంగా పరిష్కరించేలా అధికారులు బాధ్యతతో పని చేయాలని ఎమ్మెల్యే



యశస్విని రెడ్డి ఆదేశించారు. ముఖ్యంగా రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, మురుగునీటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అలాగే విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా నిరంతరంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల మరమ్మతులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టిన పనులు, ప్రగతి వివరాలను ఎమ్మెల్యేకి వివరించగా, పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఎమ్మెల్యే స్పష్టంగా సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సమన్వయంతో పనిచేయాలని వారు హితవు పలికారు.ఈ సమీక్ష సమావేశం ద్వారా తొర్రూరు పట్టణ అభివృద్ధికి అవసరమైన చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం లభించిందని, రానున్న రోజుల్లో పట్టణంలో మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు..

# మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు

-ఎన్టీఆర్ నుంచి రేవంత్ రెడ్డి వరకు నేతల రాజకీయ శైలిపై స్పష్టత

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 17, తెలంగాణ పత్రిక.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజకీయాలు, అభివృద్ధి, వ్యవసాయం, పర్యావరణం, భద్రాద్రి రామాలయం పునరుద్ధరణపై కీలక వ్యాఖ్యలు చేశారు. పూజ్యులు ఎన్టీఆర్ రాజకీయాల్లో నీతి, నిజాయితీ విలువలు నేర్పారని మంత్రి గుర్తు చేశారు. కష్టపడితే సామాన్యుడు కూడా రాజకీయాల్లో ఏదైనా సాధించవచ్చని చంద్రబాబు నాయుడు నిరూపించారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ రాజకీయ శైలి ప్రత్యేకమైందని, స్ట్రాటజిక్‌గా వ్యవహరిస్తారని చెప్పారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి ఆధారం లేకుండా కింది స్థాయి నుంచి సీఎం స్థాయికి ఎదిగిన నాయకుడని ప్రశంసించారు. తాను నలుగురు ముఖ్యమంత్రుల వద్ద ఎవరికీ నొప్పించకుండా పనిచేశానని వెల్లడించారు. భద్రాద్రి రామాలయానికి ప్రాధాన్యం గత ప్రభుత్వంలో భద్రాద్రి రామాలయం అభివృద్ధి సాధ్యపడలేదని, అయితే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రామాలయం పునరుద్ధరణ పనులు ప్రారంభించామని



తెలిపారు. శ్రీరామనవమి రోజున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రామాలయం విస్తరణ పనులకు శంకుస్థాపన జరగనుందని స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి యజ్ఞం అగ్రికల్చర్, ఇరిగేషన్, ఇండస్ట్రీ, టూరిజం రంగాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి నిరంతరం కృషి చేశానని తెలిపారు. ఎన్టీఆర్ హయాంలోనే ఆయిల్ ఫామ్ సాగుకు శ్రీకారం చుట్టే అవకాశం దక్కిందని, ప్రస్తుతం తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణ లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. పామాయిల్ ప్రాసెసింగ్ ప్లాంట్ల ద్వారా పంటలకు అదనపు విలువ కలుగుతుందని, తుఫాన్లు, చీడపీడలు, కోతుల బెడద లేకుండా ఈ సాగు రైతులకు వరంగా మారిందన్నారు. పామాయిల్ తోటల్లో కోకో, జాజి, వక్క, మిరియం వంటి అంతర పంటల సాగుతో రైతులకు అదనపు ఆదాయం లభిస్తోందని వివరించారు. సేంద్రీయ వ్యవసాయం – – పర్యావరణ పరిరక్షణ రైతు కేంద్రంగా ప్రభుత్వ విధానాలు, పరిశోధనలు ఉండాలన్నారు. అడవుల్లో ఎలాంటి ఎరువులు లేకుండానే మొక్కలు చక్కగా ఎదుగుతాయని, విచ్చలవిడిగా ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల కాలుష్యం పెరుగుతోందని హెచ్చరించారు. ఢిల్లీ కాలుష్యం దేశానికి వార్నింగ్ లాంటిదని, భూమాతను కాపాడేలా సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. నలభై ఏళ్ల రాజకీయ జీవితం -- ప్రజాసేవే లక్ష్యం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిర్మాణం యజ్ఞంలా చేపట్టే అవకాశం దక్కిందని చెప్పారు. నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో ప్రజాసేవ చేసే భాగ్యం భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆశీస్సులతో దక్కిందని మంత్రి భావోద్వేగంగా తెలిపారు. సీఎం రేవంత్ పాలనలో సీతారామ ప్రాజెక్టును పూర్తి చేస్తామని, భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ, ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ వంటి ప్రాజెక్టులు చరిత్రలో నిలిచేలా చేస్తామని తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# మున్సిపల్ వార్డుల మహిళా రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ పూర్తి

-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో సజావుగా జరిగిన రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ.

నిర్మల్ జిల్లా:- ప్రతినిధిజనవరి 17 తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి, జిల్లాలోని నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల వార్డుల మహిళా రిజర్వేషన్లను శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరారు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వయంగా పాల్గొని, మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ, లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ,



జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను ఎంపిక చేశారు. ముందుగా కలెక్టర్ మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం సిపెక్ సర్వే జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేస్తున్నట్లు వివరించారు. ప్రక్రియను మొత్తం పకడ్బందీ వీడియోగ్రాఫ్ పర్యవేక్షణలో నిర్వహించామని వివరించారు. ఈ మహిళా రిజర్వేషన్ల ఖరారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

నిర్మల్ జిల్లా:- ప్రతి నిధి జనవరి 17 తెలంగాణ పత్రిక

నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్మల్ ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 19 వ తేదీ నుంచి 23 వ తేదీలలో అయిదు రోజుల పాటు నిర్మల్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. పోయిన సంవత్సరం నిర్మల్ ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందామని అన్నారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని నిర్మల్ ఉత్సవాల వేదిక ద్వారా





ఆవిష్కరించామని, ఈ సంవత్సరం కూడా రెట్టించిన ఉత్సాహంతో అధికారులంతా సమన్వయంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఎన్టీఆర్ స్టేడియం సుందరీకరణ పనులు, తదితర ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ కొరకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని సూచించారు. హెల్మెట్ ధరించి, నిర్మల్ ఉత్సవాలకు హాజరయ్యే ద్విచక్ర వాహనదారులకు పార్కింగ్ రుసుము పూర్తిగా రాయితీ ఉంటుందని అన్నారు. జిల్లాలోని పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మల్ ఉత్సవాలకు ప్రోటోకాల్ ప్రకారం అందరికీ ఆహ్వానాలు అందించాలని అన్నారు. నిర్మల్ ఉత్సవాల విజయవంతానికి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకల్యాణి, డిఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డివో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పై అవగాహన జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించిన. ఎంవీఐ జిలానీ.

కోదాడ : జనవరి 17 ( తెలంగాణ పత్రిక )



రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా శనివారం రవాణా శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ జిలానీ షేక్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం చేయరాదని సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగంతో ప్రయాణించడం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని తెలిపారు. ఈ బైక్ ర్యాలీ కొదాడ పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా సాగి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించింది. ర్యాలీలో పాల్గొన్న ద్విచక్ర వాహనదారులు "డ్రైవింగ్‌లో సెల్‌ఫోన్ వినియోగం వద్దు, "హెల్మెట్‌తోనే భద్రత వంటి నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ జి.ఆర్. చరణ్, రవాణా శాఖ సిబ్బంది, మరియు స్థానిక యువత పెద్ద సంఖ్యలో ఈ బైక్ ర్యాలీలో భాగమయ్యారు.ఇటువంటి అవగాహన కార్యక్రమాల ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# టిఆర్పి కార్యాలయం లో ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

**-రక్తదానం చేసిన టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్**

తెలంగాణ పత్రిక సూర్యాపేట జనవరి 17

బహుజనులకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఏర్పడిందని టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. శనివారం టిఆర్పి రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని టీఆర్పీ కార్యాలయంలో తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో వట్టె జానయ్య యాదవ్ పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో



యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ బహు జనుల కు రాజ్యాధికారం సాధించటం కోసమే టిఆర్పి ఏర్పడిందని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో కూడా బీసీలు పోటిచేసి ఘన విజయం సాధించారని, అలాగే ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీసీలు జనరల్ స్థానంలో పోటీ చేసి విజయం సాధించాలని అన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అనేక ప్రజా సమస్యలపై ఉద్యోగుల సమస్యలపై విద్యార్థుల సమస్యలపై శాసనమండలి లో నిరంతరము ప్రశ్నిస్తున్నారని బహుజనులకు అండగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించుకోవడానికి అందరం ఐకమత్యంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు ఖరారు

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , జనవరి 17, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోనికామారెడ్డి , ఎల్లారెడ్డి, బిచ్కుంద , బాన్సువాడ మున్సిపాలిటీ/కార్పొరేషన్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు. జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ప్రకటించారు. కామారెడ్డి జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్



మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకత తో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టినట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు , సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ పూర్తయినట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు,మార్గదర్శకాలకు అనుగుణంగా ఖరారు చేయబడ్డాయి. లాటరీ ద్వారా ఖరారైన రిజర్వేషన్ల పూర్తి వివరాలను ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కి నివేదించనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు విక్టర్, మధుమోహన్, సంబంధిత మున్సిపల్ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఎమ్మెల్యే జారె ఆధ్వర్యంలో సి.యం కప్ టార్చ్ ర్యాలీ

తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 17

సీఎం కప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలని దమ్మపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి వై.ఎస్.ఆర్ విగ్రహం చౌరస్తా వరకు అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో సి.యం కప్ టార్చ్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ యువత పల్లె స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడల్లో రాణించాలి అనేది సి.యం కప్ టార్చ్ ర్యాలీ ప్రధాన లక్ష్యం అని, గ్రామీణ ప్రాంతాల యువతను క్రీడల వైపు ఆకర్షించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటేలా ప్రోత్సహించడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం అని




ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు కోకో, కబడ్డీ, వాలీబాల్ మొదలగు ఆటలకు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించే దిశగా అబశ్రీశ్రీముందుకు పోతుంది అని గుర్తు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ రవీందర్, కక్కిరాల రమేష్, అత్తులూరి వెంకటరామారావు, పానుగంటి సుబ్బారావు, పందేటి పెద్ద వెంకటేశు, కృష్ణ, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, గట్ల సర్వేశ్వరరావు, పగడాల కృష్ణారావు, ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, బత్తుల సాయి, చాట్ల శ్రీనివాసరావు, దాసరోజు సరిత, బద్దె వెంకటలీల, పూనెం పోలమ్మ, గ్రామస్తులు పందూరి వీరబాబు, చవ్వా పోలయ్య, సేవాదళ్ సభ్యులు అయ్యప్ప, ఉల్వల రాంబాబు, దేవయ్య, చిన్నశెట్టి గోపి, ముత్తు, గొల్లపల్లి కోటేశ్వరరావు, రొయ్యల కుమార్, గట్ల నాగరాజు, దాసరోజు రామారావు, కొయ్యల ప్రసాద్, వేముల శ్రీను, షేక్ బాషా, చిలకా శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులకు చెలిమి అవగాహన

**-ఎండి .సలీం షరీఫ్, మండల విద్యాధికారి కోదాడ**

కోదాడ : జనవరి 17 (తెలంగాణ పత్రిక)

పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కోదాడ లో ఉపాధ్యాయులకు చెలిమి (చిల్డ్రన్స్ హ్యాపీనెస్ త్రో సోషల్ ఎమోషనల్ లెర్నింగ్ అండ్ మైండ్ ఫుల్ నెస్) అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడినారు. పీఎం శ్రీ పాఠశాల కార్యక్రమాలలో భాగంగా విద్యార్థుల భావోద్వేగాల స్థిరత్వం, నియంత్రణకు చెలిమి తోడ్పడుతుందని, ఉపాధ్యాయులు చెలిమి ప్రోగ్రాం తో విద్యార్థుల మానసిక పరివర్తన, విద్యాభివృద్ధి కి తోడ్పడాలని కోరారు. రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన చెలిమి



కోఆర్డినేటర్ పాఠశాల ఉపాధ్యాయులు బడుగుల సైదులు చెలిమి కార్యక్రమ విషయాల పట్ల ఉపాధ్యాయులకు అవగాహన కల్పించినారు. విద్యార్థుల భావోద్వేగాలను ప్రత్యేక కౌన్సిలింగ్ ద్వారా అభివృద్ధి చేయవచ్చునని, విద్యార్థుల్లో మానసిక పరివర్తనకు చెలిమి తోడ్పడుతుందని, విద్యార్థుల గైరహాజరు, చదువులో వెనుకబాటుతనం, భయం, ఆందోళన, ఒత్తిడి, దురుసుతనం, క్రమశిక్షణ రాహిత్యం, భావోద్వేగాలను సమయస్ఫూర్తితో ఓపికతో కౌన్సిలింగ్ ద్వారా సున్నిత పరిష్కారం చూపాలని, పాఠశాల, తరగతి గది వాతావరణం విద్యార్థులకు అనుకూలంగా ఉండేటట్లు చూడాలని తెలిపారు . చెలిమి కార్యక్రమాల షెడ్యూల్ ను తరగతి వారిగా, ప్రతివారం పాఠశాలలో ఉపాధ్యాయులు అమలు చేయాలని, విద్యార్థుల మానసిక పరివర్తన సానుకూల దిశలో ఉన్నప్పుడే విద్యాభివృద్ధి, శ్రేయస్సు బాగుంటుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ సత్తా చాటాలి..

**-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**-ఎస్జీఎఫ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ట్రాక్ సూట్ల పంపిణీ..**

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 17 తెలంగాణ పత్రిక

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుడివాడ కేంద్రంగా ఈనెల 19 నుండి 23వ తేదీ వరకు జరగనున్న స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి అండర్ 14 బాలికల కబడ్డీ పోటీలలో..తెలంగాణ రాష్ట్ర సత్తాను చాటాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల పటాన్చెరులో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాలికల పోటీలలో విజేతలుగా నిలిచి.. గుడివాడలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు హాజరవుతున్న తెలంగాణ జట్టుకు శనివారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రాక్ సూట్లు, షూస్, ప్రయాణపు ఖర్చులను సొంత నిధులతో అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వతహాగా క్రీడాకారుడైన తాను క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గాన్ని కేంద్రంగా తీర్చిదిద్దడమే



లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో పటాన్చెరు పట్టణంలో వివిధ క్రీడల్లో జాతీయస్థాయి పోటీలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేలా తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయస్థాయి పోటీల్లోనూ మెరుగైన ప్రదర్శన అందించి తెలంగాణ రాష్ట్ర కీర్తిని ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమారి, రవి, మల్లికార్జున, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం జరిగింది

**-జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



తెలంగాణ పత్రిక, సూర్యాపేట జనవరి 17

మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు.జిల్లా సమీకృత కార్యాలయ సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో సూర్యాపేట, కోదాడ,హుజూర్నగర్,నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీల పరిధిలోని 141 వార్డులకు ఆయన రిజర్వేషన్ ప్రక్రియను శనివారం నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వార్డుల వారీగా రిజర్వేషన్లు కేటాయించామని గత ఎన్నికల రిజర్వేషన్ , ఎస్ టి, ఎస్ సి, బి సి జనాభా లెక్కలు, రొటేషన్ విధానం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు అస్కారం లేకుండా రాజకీయ పార్టీ ప్రతినిధుల మధ్య రిజర్వేషన్లను పారదర్శకంగా ప్రకటించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కే సీతారామారావు,మున్సిపల్ కమిషనర్లు హన్మంతరెడ్డి, రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, ఆశోక్ రెడ్డి, మున్వర్ పాషా, రాజకీయ పార్టీ ప్రతినిధులు,అధికారులు, సిబ్బంది,హాజరయ్యారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి తోడ్పడతాయి.సర్పంచ్ మందుల నాగయ్య



కోదాడ: జనవరి 17 (తెలంగాణ పత్రిక)

క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి ఎంతగానో తోడ్పడతాయని గుడిబండ గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య అన్నారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామం లో సంక్రాతి పండుగ సందర్భంగా గ్రామ యూత్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి వాలీబాల్ పోటీలు ఏర్పాటు చేసినారు. గెలుపొందిన వారికి ప్రైజు డిస్టిబుషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ పాల్గొని ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రిడలు మానసిక శారీరక ఉల్లాసం కలిగిస్తవి అని పెర్కోన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ జై సింహ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు పులి తిరుపతి బాబు, వార్డ్ నెంబర్ కుక్కడపు ఖాజా, వార్డ్ నెంబర్ రమాదేవి, సైదులు, నర్సిరెడ్డి, పులి ఇసాకు, నాగరాజు, ఇబ్రహీం, భద్ర, యూనస్,పవన్, ఖలీం, నవీత్ తదితరులు పాల్గొన్నారు.

## క్షణికావేశంలో కుంటలో దూకి యువకుడి ఆత్మహత్య

కామారెడ్డి , జనవరి 17,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

క్షణికావేశంలో పలువురు ప్రాణాలు తీసుకుంటున్నారు. క్షణం ఆలోచించకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకుని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కుటుంబంలో చిన్న గొడవ జరిగిందని మనస్తాపం చెందిన ఓ యువకుడు కుంటలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన శనివారం కామారెడ్డి మండలం శాబ్దిపూర్ తండాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శాబ్దిపూర్ తండాకు చెందిన మలావత్ సాయికుమార్ (20) ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. శనివారం ఇంట్లో చిన్నపాటి గొడవ జరిగింది. దాంతో మనస్తాపానికి గురైన సాయికుమార్ తండా శివారులోని పుల్చేరు కుంటలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన తండావాసులు వెంటనే అతడిని నీటిలో నుంచి బయటకు తీయగా అప్పటికే మృతి చెందాడు. దాంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. చేతికందిన కొడుకు కళ్ల ముందే ఆత్మహత్యకు పాల్పడడంతో కుటుంబ సభ్యులకు తీరని శోకం మిగిలింది. మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పార్టీ కోసం కలిసికట్టుగా పనిచేయాలి

**బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 17



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో బూత్ నిర్మాణ అభియాన్ మండల కార్యాచరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కోడి రమేష్ తో పాటు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల ఇన్చార్జ్ ఆడెపు రవీందర్ మాట్లాడుతూ మండలంలో ఉన్న బూత్ అధ్యక్షులు ఇన్ ఆక్టివ్ గా ఉన్న దగ్గర కొత్త అధ్యక్షుడునీ ఎన్నుకోవడం అధ్యక్షులు లేని దగ్గర బూత్ కమిటీలు వేయడం తప్పనిసరి అని మేరా బూత్ - సబ్సే మజ్బూత్ ఉన్నప్పుడే ఎన్నికలు ఏవైనా భారతీయ జనతా పార్టీ గెలుపే సాధ్యం అవుతుందని పార్టీని మరింత పటిష్టం చేయడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశం అని పేర్కొంటూ పార్టీ నాయకులంతా కలిసికట్టుగా ఉండాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సర్పంచులు బండ సుకన్య దేవయ్య పొన్నాల మహేష్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ పత్తి స్వామి నర్సింలు డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ కృష్ణ కాంత్ రాజు మహేష్ దుర్గేష్ దేవేందర్ యాదవ్ నర్సింలు బాలయ్య రాజిరెడ్డి దేవరాజు రాకేష్ నారాయణ ఎల్లం రవీందర్ శ్రీనివాస్ చారి చంద్రం యాదవ్ రాజు రవీందర్ నాయక్ సాయిలు నవీన్ రాజు స్వామి తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ల లల్లో బీసీలకు అన్యాయం

-మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకు అవకాశం కల్పించాలి

-జనరల్ స్థానాల్లో కూడా అన్ని రాజకీయ పార్టీలు కౌన్సిలర్లుగా బీసీలకు అవకాశం కల్పించాలి....లింగంగౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 17:(తెలంగాణ పత్రిక):-



రిజర్వేషన్ల విషయంలో బీసీలకు అన్యాయం జరిగిందని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి 32 శాతం రిజర్వేషన్లతోని ఎన్నికలు జరపడం బాధాకరమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా జనరల్ మహిళలకు రిజర్వ్ అయినందున బీసీ మహిళకు అవకాశం కల్పించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా అందరూ అగ్ర కులానికి చెందిన వారే ఉన్నారని.ప్రస్తుతం కూడా అగ్ర కులానికి చెందిన వారే ఉన్నారు కాబట్టి జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు సామాజిక న్యాయం పాటించి మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా బీసీ మహిళకే కేటాయించాలని అన్నారు.అంతే కాకుండా జనరల్ స్థానంలో కూడా బీసీలకు కౌన్సిలర్లుగా అవకాశం కల్పించి రాజకీయంగా ప్రోత్సహించాల్సిన బాధ్యత ఈ పార్టీలదే అన్నారు.పార్టీలకతీతంగా బీసీల ఓట్లు బీసీలకే వేసుకొని మున్సిపల్ ఎన్నికల్లో బీసీల చెత్త చాటాలని లింగంగౌడ్ పిలుపునిచ్చారు.

## చండూరు: ఓటర్ల తుది జాబితా విడుదల

చండూర్ తెలంగాణ పత్రిక 17



చండూరు 10 వార్డులకు సంబంధించి ఫోటోలతో కూడిన ఓటర్ల తుది జాబితాను శుక్రవారం విడుదల చేసినట్లు మున్సిపల్ మేనేజర్ అరుణ తెలిపారు. ఈ జాబితాను మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉంచామన్నారు. ఓటర్ల జాబితా వివరాలను తహశీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ కార్యాలయాల్లోనూ చూసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, ఆంజనేయులు , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు నైపుణ్యాన్ని వెలికి తీయడమే సీఎం కప్ క్రీడల లక్ష్యం :సర్పంచ్ దున్నా శ్రీనివాస్.



నడిగూడెం జనవరి 17 (తెలంగాణ పత్రిక)

క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయటమే సీఎం కప్పు క్రీడల ప్రధాన ఉద్దేశం అని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 17 నుండి 22వ తేదీ వరకు నిర్వహించే సీఎం కప్ క్రీడల్లో భాగంగా గ్రామ స్థాయిలో నిర్వహించే సీఎం కప్ క్రీడలను శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు సీఎం క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటి గ్రామానికి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు కాసాని మాధవి గోపీనాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు పాతకోట్ల నాగరాజ్, చింతల రమేష్, క్రీడాకారులు ఆకాష్, గోపి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు..

## గ్రామీణ విద్యార్థులకు సువర్ణావకాశం



పాపన్నపేట, ప్రతినిధి జనవరి 17:(తెలంగాణ పత్రిక)




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే సీఎం కప్ క్రీడలు గ్రామీణ విద్యార్థులకు సువర్ణావకాశమని పాపన్నపేట ఎంపీడీఓ విష్ణువర్ధన్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రం పాపన్నపేటలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి టార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ..ఈ పోటీల ద్వారా విద్యార్థుల లోని క్రీడా ప్రతిభను గుర్తించే అవకాశముందని,గ్రామాల లోని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు ప్రభాకర్,రాజేందర్,నాగరాజు, రమేష్,రేణుక,కృష్ణకాంత్,మంగ నర్సింలు,అంజాగౌడ్ తదితరులు ఉన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన

-నిమ్స్ అనుసంధాన అధికారి డాక్టర్ మార్త రమేష్

వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 17 తెలంగాణ పత్రిక



వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఎల్కుర్తి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నిమ్స్ అనుసంధాన అధికారి డాక్టర్ మార్త రమేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి విష్ణువు యొక్క ఉగ్ర రూపమైన నరసింహుడు, లక్ష్మీ దేవితో కలిసి ఉండి, శక్తి (ఉగ్రత) కరుణ (శాంతం) కలయికను చూపిస్తాడని,భక్తులకు రక్షణ, సంపద, కోరిన కోరికలు తీర్చే మహిమాన్విత దేవతా స్వరూపం అని తెలిపారు, లక్ష్మీ దేవి ఉగ్రతను శాంతపరచి, సౌమ్య రూపంగా మారుస్తుంది, ఇది భక్తికి, సమతుల్యతకు ప్రతీక. లక్ష్మీ నరసింహ స్వామి యొక్క ముఖ్య శక్తి కరుణల సమ్మేళనం, నరసింహుడు భయంకరమైన రూపంలో ఉన్నప్పటికీ, లక్ష్మీ దేవి ఒడిలో ఉండటం వల్ల, ఆయనలో క్రూరత్వం తగ్గి, ప్రేమ, కరుణ, మరియు శాంతి వెల్లివిరుస్తాయి. రక్షణ మరియు సంపద ప్రదాత: దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు నరసింహుడు ప్రసిద్ధి. లక్ష్మీ దేవి సంపదకు అధిదేవత కాబట్టి, ఆయనతో కలిసి భక్తులకు సంపద, అదృష్టం, మరియు అష్టైశ్వర్యాలను . ప్రశాధిస్తారని సంతోషం వ్యక్తం చేశారు.

## ఏడుపాయలులో పకడ్బందీగా ఏర్పాట్లు





పాపన్నపేట, ప్రతినిధి జనవరి 17:(తెలంగాణ పత్రిక)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. ఆదివారం మాఘ అమావాస్య పురస్కరించుకొని ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో దేవాదాయ శాఖ అధికారులు పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేశారు. స్నాన జల్లులు,బారికేడ్లు ఏర్పాట్లు చేశారు. సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టారు.

## సంక్రాతి పండుగ సందర్బంగా పుల్గర్ చర్ల గ్రామంలో లోకల్ కబడ్డీ టోర్నమెంట్





-గ్రామ పంచాయతీ రెండవ సర్పంచ్ పింజారి లాల్ మహ్మద్ జ్ఞాపకార్ధం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా జనవరి 17:

వీపనగండ్ల మండలం పుల్గర్ చర్ల గ్రామంలో సంక్రాతి పండుగ సందర్భంగా లోకల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వంచడం జరిగింది. పుల్గర్ చర్ల గ్రామ పంచాయతీ ఏర్పాటు అయిన తర్వాత రెండవ సర్పంచ్ పింజారి లాల్ మహ్మద్ జ్ఞాపకార్ధంగా పింజర్ బషీర్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బహుమతిగా మొదటి బహుమతి 8016 రూపాయలు, రెండో బహుమతి 5116 రూపాయలు, సింధు ఇవ్వడం జరిగింది . అదేవిధంగా ఫైనల్ మ్యాచ్లో ఆడిన ప్రతి ఒక్క ప్లేయర్ కి మెమెంటో ఇవ్వడం జరిగింది. కబడ్డీ క్రీడల్లో ప్రథమ బహుమతిగా ప్రవీణ్ టీమ్ మొదటి బహుమతి గెలుపొందగా, రెండవ బహుమతి, నరేష్, హేమంత్ టీమ్ గెలుపొందారు. లోకల్ కబడ్డీ టోర్నమెంట్ లో బెస్ట్ రైడర్ జుర్రు ప్రదీప్, బెస్ట్ డిఫెండర్ మదిగం శ్రీను, బెస్ట్ ఆల్ రౌండర్ శీలం హేమంత్, సీల్డ్ అండ్ బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీపనగండ్ల మండలం ఎస్సై రాణి హాజరై, పింజారి బషీర్, క్రీడాకారులకు బహుమతులు అందజేశారు అదేవిధంగా వారు మాట్లాడుతూ క్రీడలు యువకులకు వారి శరీర దృఢత్వానికి తోడ్పడతాయని యువకులు ముందు ముందు ఎన్నో క్రీడల్లో వారు గెలుపొందాలని కోరుకుంటూ నన్ను ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం అందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా లోకల్ కబడ్డీ టోర్నమెంట్ కు ఆర్గనైజేషన్ శీలం హేమంత్ కు, బత్తుల నరేష్, పింజారి సుభాన్ గ్రామపంచాయతీ 10 వార్డుమెంబర్ శాలువాతో సత్కరించారు, గ్రామంలో ఈ కబాడీ ఆటలకు సంబంధించిన బెస్ట్ సపోటార్, సెకండ్ అంపైర్ బాపనపల్లి అశోక్ కి ఎస్సై రాణి, శాలువాతో సత్కరించారు. అదేవిధంగా కబడ్డీ ఆటలను ప్రోత్సహిస్తూ వారికి ఉత్సాహాన్నింపిన మల్లెపూలు గోపాలకృష్ణ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ విద్య నరేష్ కుమార్, గ్రామపంచాయతీ 10వ వార్డ్ పింజర్ సుభాన్, మూడో వార్డు చిన్న పద్మమ్మ, పోతుల లచ్చులమ్మ, గుర్క మద్దిలేటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య నేతలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాఘ అమావాస్య సందర్భంగా జిల్లా ఎస్పీ గారి పర్యవేక్షణ లో

- ఏడుపాయల జాతరకు పటిష్ట పోలీసు బందోబస్తు

-బ్రీఫింగ్‌లో సిబ్బందికి కీలక సూచనలు చేసిన

-జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

పాపన్నపేట, ప్రతినిధి జనవరి 17:(తెలంగాణ పత్రిక)





మాఘ అమావాస్య సందర్భంగా ఏడుపాయల వనదుర్గమ్మ వద్ద స్నానలను ఆచరించే భక్తుల దృశ్య మెదక్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారు తెలిపారు. ఈ సందర్భంగా జాతర బందోబస్తు ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మాఘ అమావాస్య విధుల నిర్వహణపై నిర్వహించిన బ్రీఫింగ్‌లో భాగంగా జిల్లా అదనపు ఎస్పీ గారు సిబ్బందికి కీలక సూచనలు చేశారు. విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, భక్తుల రద్దీని క్రమబద్ధంగా నియంత్రించాలని, క్యూ లైన్లు, బారికేడ్ల వద్ద ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జాతర నిర్వహణను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, ప్రధాన రహదారులపై సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి జాతర మొత్తం నిరంతర నిఘాలో ఉంచినట్లు వివరించారు. భక్తులు పోలీసు సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని, వాహనాలను కేటాయించిన పార్కింగ్ స్థలాల్లోనే నిలిపి సహకరించాలని కోరారు. మహిళల భద్రత కోసం షీ టీమ్స్, మహిళా పోలీసు సిబ్బంది, మఫ్టీ బృందాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, దొంగతనాలు, గొడవలు వంటి అవాంఛనీయ ఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతర బందోబస్తును మూడు సెక్టార్లుగా విభజించి, జిల్లా ఎస్పీ గారి స్వీయ పర్యవేక్షణలో సుమారు 250 మంది అధికారులు, సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులు అధికారులు సూచించిన ప్రదేశాల్లోనే స్నానాలు చేయాలని, లోతట్టు ప్రాంతాలు లేదా ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. జాతర సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే డయల్ 100 లేదా సమీప పోలీసు సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. భక్తులు పోలీసు సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో అమ్మవారి దర్శనం పూర్తి చేసుకొని సురక్షితంగా తిరిగి వెళ్లాలని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ గారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, జర్జ్ ఎసై లు సిబ్బంది పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు ఖరారు..!

కామారెడ్డి, జనవరి 17,( తెలంగాణ పత్రికజిల్లా ప్రతినిధి)

## కామారెడ్డి మున్సిపాలిటీ

1. జనరల్
2. ఎస్టీ జనరల్
3. జనరల్
4. బీసీ జనరల్
5. జనరల్ మహిళ
6. బీసీ జనరల్
7. బీసీ మహిళ
8. జనరల్
9. జనరల్
10. జనరల్ మహిళ
11. జనరల్ మహిళ
12. జనరల్ మహిళ
13. ఎస్సీ మహిళ
14. బీసీ మహిళ
15. బీసీ మహిళ
16. బీసీ మహిళ
17. బీసీ జనరల్
18. జనరల్
19. జనరల్
20. ఎస్సీ మహిళ
21. జనరల్ మహిళ
22. జనరల్ మహిళ
23. జనరల్ మహిళ
24. బీసీ జనరల్
25. బీసీ జనరల్
26. ఎస్సీ జనరల్
27. జనరల్ మహిళ
28. జనరల్
29. జనరల్
30. జనరల్ మహిళ




31. జనరల్
32. ఎస్సీ జనరల్
33. జనరల్
34. బీసీ మహిళ
35. జనరల్ మహిళ
36. బీసీ జనరల్
37. బీసీ జనరల్
38. బీసీ మహిళ
39. జనరల్
40. బీసీ మహిళ
41. జనరల్ మహిళ
42. జనరల్ మహిళ
43. బీసీ జనరల్
44. జనరల్ మహిళ
45. బీసీ జనరల్
46. జనరల్
47. బీసీ మహిళ
48. బీసీ మహిళ
49. బీసీ జనరల్

## ఎల్లారెడ్డి మున్సిపాలిటీ

1. జనరల్ మహిళ
2. జనరల్ మహిళ
3. బీసీ మహిళ
4. జనరల్ మహిళ
5. ఎస్సీ జనరల్
6. జనరల్
7. జనరల్ మహిళ
8. జనరల్
9. బీసీ జనరల్
10. బీసీ జనరల్
11. ఎస్సీ మహిళ
12. ఎస్టి జనరల్

## బాన్సువాడ మున్సిపాలిటీ

1. జనరల్ మహిళ
2. బీసీ జనరల్
3. జనరల్
4. ఎస్సీ జనరల్
5. జనరల్ మహిళ
6. జనరల్ మహిళ
7. బీసీ మహిళ
8. ఎస్సీ మహిళ
9. జనరల్ మహిళ
10. ఎస్టి జనరల్
11. జనరల్
12. జనరల్
13. జనరల్
14. జనరల్ మహిళ
15. బీసీ జనరల్
16. జనరల్
17. బీసీ మహిళా
18. బీసీ మహిళా
19. బీసీ జనరల్

మున్సిపాలిటీ వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు.

# సంగారెడ్డి మున్సిపల్ వార్డుల వారిగా ఖరారు



సంగారెడ్డి జనవరి 17 తెలంగాణ పత్రిక..

సంగారెడ్డి జిల్లా కేంద్రమైన మున్సిపల్ ఎన్నికలకు వార్డుల వారీగా రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది 38 వార్డులకు గాను ఈ విధంగా రిజర్వేషన్లు ప్రకటించడం జరిగినది.

1. బీసీ జనరల్
2. జనరల్ మహిళ
3. ఎస్సీ జనరల్
4. ఎస్సీ జనరల్
5. జనరల్ మహిళ
6. బీసీ జనరల్
7. బీసీ జనరల్
8. బీసీ జనరల్
9. బీసీ మహిళ
10. జనరల్
11. జనరల్
12. జనరల్
13. ఎస్సీ మహిళా
14. జనరల్
15. జనరల్ మహిళ
16. జనరల్
17. జనరల్ మహిళ
18. జనరల్ మహిళ
19. బీసీ మహిళ
20. జనరల్ మహిళ
21. జనరల్ మహిళ
22. బీసీ మహిళ
23. బీసీ మహిళ
24. జనరల్ మహిళ
25. జనరల్ మహిళ
26. జనరల్ మహిళ
27. బీసీ మహిళ
28. బీసీ మహిళ
29. ఎస్సీ జనరల్
30. బీసీ మహిళ
31. జనరల్
32. జనరల్ మహిళ
33. ఎస్టి జనరల్
34. జనరల్ మహిళ
35. ఎస్సీ మహిళా
36. బీసీ మహిళ
37. బీసీ జనరల్
38. జనరల్.

# ధూప దీప నైవేద్యంపై దుష్ప్రచారం మానుకోవాలి

వనపర్తి, జనవరి 17,( తెలంగాణ పత్రికజిల్లా ప్రతినిధి)

ధూప దీప నైవేద్య పథకం తో పాటు అర్చకులపై చేస్తున్న దుష్ప్రచారం మానుకోవాలని ధూప దీప నైవేద్య సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు పివి. లక్ష్మీకాంత చార్యులు, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరుట్ల మాధవ మూర్తి కోరారు. కొందరు అర్చకులు పెద్ద మనుషులుగా ప్రచారం చేసుకుంటూ వారి ఉద్యోగ ధర్మాన్ని విస్మరిస్తూ దేవాదాయ కార్యాలయంపై పెత్తనం చేయాలను కుంటున్నారని తెలిపారు. నిరంతరం వారి పబ్బం గడుపు కోవడానికి ధూప దీప నైవేద్య పథకంపై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వారి ఆరోపణలు నిగ్గుతెల్చాలని, సోషల్ అడిట్ కు ఆదేశించడాన్ని ధూప దీప నైవేద్య సంఘం స్వాగతిస్తున్నదని అన్నారు. ధూప దీప నైవేద్య అర్చక సంఘం పై అధ్యక్ష కార్యవర్గం పై అసత్య ఆరోపణలు చేసే వారిపై సంఘం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణ ప్రజలు పాలకులు బాగుండాలని ప్రభుత్వం ద్వారా అర్చక సంక్షేమం జరిగి అర్చక కుటుంబాలు బాగుండాలనే ఉద్దేశంతో కీ.శే. గంగు భానుమూర్తి ఆలోచనతో సంఘం ఆవిర్భవించిందని చెప్పారు. తెలంగాణ ప్రజల క్షేమం కొరకు ధూప దీప నైవేద్య అర్చకుల సహకారంతో ప్రతి సంవత్సరం సంఘం ద్వారా యజ్ఞ యాగాది క్రతువులు నిర్వహిస్తామని తెలిపారు. లోకాః సమస్తా సుఖినో భవంతు అన్న వేదసూక్తిని ఆధారంగా చేసుకుని సంఘం ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. కరోనా సమయం లో కూడా తెలంగాణ ప్రజాక్షేమం కోరి ప్రభుత్వానికి అండగా సీఎం సహాయా నిధి కి హితోధికంగా సహాయం చేసిన పెద్ద మనస్సు ధూప దీప నైవేద్య అర్చకులదని, గ్రామీణ ప్రాంతాలలో దేవాలయ వ్యవస్త ను కాపాడటం కొరకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ డిడిఎన్ అర్చకులకు ఉద్యోగ భద్రత వేతన పెంపుదల చేస్తుందనే విశ్వాసం అర్చకులకు ఉన్నదని అన్నారు. డిడిఎన్ అర్చకులు ప్రభుత్వానికి అనుకూలంగా సమాజంలో మంచిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, సమాజం డిడియన్ అర్చకులకు సహకారంగా ఉండి గ్రామీణ ప్రాంతాల్లో అర్చక వ్యవస్థను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లోని ప్రాచీన ఆలయాల ద్వారా సనాతన హిందూ ధర్మాన్ని కాపాడుతున్న ధూప దీప నైవేద్య సంఘం అర్చకుల పై ఆరోపణలు ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు.

## దివ్యాంగ జర్నలిస్టుకు మంత్రి అడ్లూరి చేయూత

జనవరి 17,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)జగిత్యాల జిల్లా ధర్మపురి



ధర్మపురి మండల్ నేరెళ్ల గ్రామపంచాయతీలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రెట్రో ఫిట్టెడ్ స్కూటీని నేరెళ్ల సర్పంచ్ బాలా గౌడ్ చేతుల మీదుగా ఆక్కన పెల్లి బాబుకు అందజేశారు ఇట్టి కార్యక్రమంలో సంఘనపట్ల దినేష్ సుముఖ మాజీ ఎంపిటిసిలు రాజారపు రాజేశం ఇందిరాల మల్లేశం వార్డు మెంబర్ బైరి నాగేష్ పొలాస మల్లేశం కొదురుపాక మల్లేశం బొంకంటి రాకేష్ వేముల లత పందిరి వినోద మంత్రిలత మార్కెట్ కమిటీ సభ్యుడు మెరుగు పరుశు రాం బాల గణేష్ మాడిశెట్టి లక్ష్మణ్ ప్రజలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లక్కీ డ్రా లపేరుతో మోసలు

--ఇటీవల సోషల్ మీడియా వేదికగా లక్కీ డ్రాల పేరుతో భారీగా మోసాలు జరుగుతున్నాయని గుర్తించామని అన్నారు. 'కేవలం రూ.99తో కారు గెలుచుకోండి. లక్కీ డ్రాలో బైక్, ఫ్లాట్, ఖరీదైన బహుమతులు' అంటూ ప్రచారం చేస్తూ ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ స్కామ్‌లలో ముఖ్యంగా యువత, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారని సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో కొంతమంది ఇన్‌ఫ్లూయెన్సర్లు కొత్త వేషాల్లో లక్కీ డ్రా స్కామ్‌లకు తెరలేపారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల మాదిరిగానే వీటి ద్వారా కూడా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి, చివరికి ఎలాంటి బహుమతులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో సీపీ సజ్జనార్ కఠినంగా స్పందించారు. సెలబ్రిటీలు, సోషల్ మీడియా స్టార్లయినా సరే ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. లక్కీ డ్రాల పేరుతో మోసాలకు పాల్పడే వారిపై ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్(బ్యానింగ్) యాక్ట్1978 కింద కేసులు నమోదు చేస్తామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. అవసరమైతే ఐటీ యాక్ట్, చీటింగ్ కేసులు, క్రిమినల్ చట్టం కింద సెక్షన్లు విధించే అవకాశం ఉందని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ప్రజలు లక్కీ డ్రాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయ ప్రకటనలను నమ్మకండని.. ముందుగా డబ్బులు అడిగే లక్కీ డ్రాలు మోసమేనని, కార్లు, బైకులు, ఎ÷–లాట్లు ఇస్తామంటూ చేసే ఆఫర్లను నిర్ధారించుకోకుండా నమ్మొద్దని సూచించారు. అనుమానాస్పద ఖాతాలు, పోస్టులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. లక్కీ డ్రా స్కామ్‌లకు గురైన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో, సైబర్ క్రైమ్ విభాగంలో అధికారిక హెల్ప్‌లైన్స్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల దందా బంద్ కావడంతో లక్కీ డ్రా అంటూ కొత్త వేషాలతో వీళ్లు దర్శనమిస్తున్నారని తెలిపారు. ఈ తరహా మోసాలకు పాల్పడే సెలబ్రిటీలైనా, సోషల్‌మీడియా స్టార్లయినా సరే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సజ్జనార్ హెచ్చరించారు.